జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 301 విశాఖపట్నం బుధవారం 28 జూన్2023 8 పేజీలు వెల : 5.00



# వరదలొస్తే ఎలా..?

## బిక్కుబిక్కుమంటున్నపోలవరం నిర్వాశితులు
## అదిగో పరిహారం.. ఇదిగో పునరావాసం

చింతూరు (అల్లూరి జిల్లా), :చింతూరు మన్యంలో గత ఏడాది జూలై 10 వ తేదిన ప్రారంభమైన వరద జూలై 16 అర్ధరాత్రి దాటిన తరువాత ఒక్కసారిగా పెరిగి ప్రజలను పరుగులు పెట్టించింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 71.3 చేరుకొని గోదావరి, శబరి నదులు ఉగ్రరూపం దాల్చి ఉ హించని ఉపద్రవాన్ని వరద తెచ్చిపె ట్టింది. మన్యంలో తెల్లారి లేచి చూస్తే వీలిన మండలాల్లో చాలా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని ఎటు- చూసినా వరదనీరే, ఇంట్లోని సామాన్లు సర్దుకునేంత సమయం గోదారమ్మ ఇవ్వక పోవడంతో వరద బాధితులు బ్రతుకు జీవుడా అని ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోని కట్టుబట్టలతో తట్ట, బుట్ట సర్దుకొని పునరావాస కేంద్రాలకు తరలివచ్చారు. గోదారమ్మ ఊహించని వరద బీభత్సం సృష్టించడంతో ఏజెన్సీలోని ప్రజలు గోదావరి వరదను చూసి గుండెలు జల్లుమన్నాయి. వరద భీభత్సానికి ఎప్పుడు ఏం జరుగు తుందో తెలియని నిర్వాసితులు బతికి బట్ట కడతామా అనే భయాందోళనలతో తట్ట, బుట్ట సర్దుకొని కొండలు, గుట్టల ప్రాంతాలతో పాటు పునరావాస కేంద్రాలను వెతుక్కోని వెళ్లారు. ఏజెన్సీలోని గోదావరి వరదలపై కొత్తగా వచ్చిన అధికారులకు అవగాహన లేకపోవడం, వరద అంచన, నష్ట నివారణపై ఎలాంటి ముందస్తు సమీక్షా సమావేశాలు ఏర్పాటు- చేయకపోవడంతో వరదలు మన్యం ప్రజలను వణికించాయనేది మన్యం వరద బాధితుల ఆవేదన.

(మిగతా 2లో..)

# ఐదు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన మోడీ





భోపాల్ : ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం ఐదు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాది చివరలో జరగబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని ప్రధాని బుధవారం రాణి కమలపాటి రైల్వే స్టేషన్‌లో రెండు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. భోపాల్ నుండి ఇండోర్, ఇండోర్ నుండి జబల్‌పూర్‌కి వెళ్లే రైళ్లను మోడీ ప్రారంభించారు. ఇక మరో మూడు రైళ్లు.. మడ్గావ్ (గోవా)- ముంబై, ధార్వార్వాడ్- బెంగళూరు, హతియా - పాట్నా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ సందర్భంగా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై ప్రధాని మోడీ సోమవారం ట్వీట్ చేశారు. 'ఈ రైళ్లు మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, బీహార్, జార?ండ్ రాష్ట్రాలకు అనుసంధానమై అభివృద్ధి చెందేందుకు దోహదపడనున్నాయి' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మధ్యప్రదేశలో జరిగిన ఈ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభారు పటేల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు తదితరులు పాల్గొన్నారు.
కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మోడీ భోపాల్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం హెలికాప్టర్‌లో రాణి కమలపాటి రైల్వే స్టేషన్‌కి హెలికాప్టర్‌లో చేరుకోవాలి. కానీ అక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో రోడ్డుమార్గంలోనే రైల్వేస్టేషన్‌కి చేరుకున్నారని మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి మీడియా ఇన్‌ఛార్జి ఆశిష్ అగర్వాల్ తెలిపారు. ఇక ఈ కార్యక్రమం అనంతరం మోడీ బూత్ లెవల్ ఉన్న పది లక్షల బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా సంభాషించనున్నారని ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు విష్ణు దత్ శర్మ వెల్లడించారు. ఇక 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్' క్యాంపెన్‌లో దేశవ్యాప్తంగా బూత్ లెవల్లో సమర్థవంతంగా కృషి చేసిన మూడు వేల మందితో బిజెపి కార్యకర్తలతో మోడీ రేపు సంభాషించనున్నట్లు విష్ణుదత్ పేర్కొన్నారు.



## ప్రజా పంపిణీ ద్వారా చిరుధాన్యాలు పంపిణీ చేయాలి : మంత్రులు

రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చిరుధాన్యాలు పంపిణీ చేయాలని, వీటి వినియోగాన్ని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ నిర్ణయించారని మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, బొత్స సత్యనారాయణ అన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల పౌరసరఫరాల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, బొత్స సత్యనారాయణ సమావేశమయ్యారు.

(మిగతా 2లో..)

## బిజెపి మరో ఆరు నెలలే అధికారంలో ఉండేది : మమతా



కోల్‌కతా : బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలలపాటే అధికారంలో ఉండేది. వచ్చే ఏడాది ఫిబ్రవరి - మార్చిలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఓడిపోతుంది అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. జూలై 8న జరిగే పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆమె మంగళవారం జల్పాయిగురి జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె ర్యాలీలో మాట్లాడుతూ.. 'వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాకపోవచ్చు. కాబట్టి బిఎస్‌ఎఫ్ నిష్పక్షపాతంగా పనిచేయాలి. బిజెపి ప్రభుత్వ పదవీకాలంలో మరో ఆరునెలలే. ముందే ఓటమిని పసిగట్టిన బిజెపి వివిధ గ్రూపులు, వర్గాలపై లాబీయింగ్ చేసేందు ప్రయత్నించడం లేదు.' అని ఆమె అన్నారు.



## నేడు పార్వతిపురంకు జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి నేడు పార్వతీపురం జిల్లా కురుపాంలో పర్యటించనున్నారు. అక్కడ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల అకౌంట్ లలో వేల రూపాయలు జమ చేయనున్నారు..గత సంవత్సరం లాగే ఈ సారి కూడా అందరి ఖాతాలో రూ. 13 వేల రూపాయలు జమ చేయనున్నారు. అయితే ఈ రోజు వరకు సచివాలయంలో KYC పూర్తి అయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో అమౌంట్ జమ కానుంది. ఒకవేళ ఏదైనా కారణం చేత KYC పూర్తి కాకపోతే జూన్ 28 తర్వాత KYC చేయించుకుంటే జులై మొదటి వారంలో వారికి అమౌంట్ పడుతుంది..





ఆహ్వానం
SUPPORT TO EDUCATION IS SUPPORT TO NATION.
24 ANNIVERSARY
కీ.శే.కటికల రామకోటి గారి 21 వ వర్ధంతి సందర్భంగా
కీ.శే.కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ & స్నేహ క్లబ్-బాపట్ల
చింతలపూడి, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా
24 వ వార్షికోత్సవము
తేది : 29-06-2023 ఉ. 9.30 గం. లకు
వేదిక : సూర్యకాళి ఫంక్షన్ హాల్, రైల్వే స్టేషన్ ఎదురు, బాపట్ల

సభా అధ్యక్షులు : శ్రీ ఉప్పాల మురళీ గౌడ్ గారు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, PARS
ముఖ్య అతిథులు : శ్రీ తాటి అర్జునరావు యాదవ్ గారు అడ్వయిజరీ బోర్డు, PARS
శ్రీ బి. వినయ్ కుమార్ గారు రిటైర్డ్ జడ్జి, CWC Legal PARS
శ్రీ జి. ఉమామహేశ్వరరావు గారు అడ్వయిజరీ బోర్డు, PARS
శ్రీ ఆల్మన్‌రాజు శూద్ర గారు ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి.స్టేట్ ప్రెసిడెంట్, CWC మెంబర్, PARS
శ్రీమతి యం. పద్మశర్మ గారు CWC మెంబర్, కంటెంట్ ఓనర్
డా. కందుల చందు యాదవ్ గారు CWC, మెంబర్, PARS
శ్రీ నమ్మి అప్పారావు యాదవ్ గారు స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
డా. పి. పరమశివన్ గారు ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ ఎ. బలరామ్ గారు (వన్నెకుల క్షత్రియ) ఎ.పి. స్టేట్ కోఆర్డినేటర్, PARS
శ్రీ కటికల రవికుమార్ గారు DSP, ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ యం. పిచ్చయ్య గారు రిటైర్డ్ హెడ్మాస్టర్, ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ దాసరి శ్యామ్ లివింగ్‌స్టన్ గారు స్టేట్ రిటైర్డ్ అధ్యాపకుల అధ్యక్షులు, PARS
శ్రీ షంషేర్ సయ్యద్ గారు ఎ.పి. స్టేట్ కోఆర్డినేటర్, PARS
శ్రీ డి. కె. వి. ప్రకాష్ గారు ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ కందుల సాంబశివరావు గౌడ్ గారు బి.సి.సంఘ సీనియర్ నాయకులు, గౌడసంఘం గౌరవ అధ్యక్షులు
శ్రీ మేడిబోయిన గంగా యాదవ్ గారు ఎ.పి. నవచైతన్య బి.సి. సంక్షేమసేవాసంఘం వ్యవస్థాపకులు
గౌరవ అతిథులు : శ్రీ కాగిత శామ్యూల్ గారు M.A., B.Ed. జిల్లా విద్యాశాఖాధికారి, పల్నాడు జిల్లా
శ్రీ పి. వి. జె. రామారావు గారు M.A., B.Ed. జిల్లా విద్యాశాఖాధికారి, బాపట్ల
శ్రీ రామిశెట్టి శ్రీనివాసులు గారు M.A., B.Ed. ఉపవిద్యాధికారి, పర్చూరు డివిజన్
శ్రీ పి.వి. నాగ ఫణీంద్ర కుమార్ గారు వ్యవస్థాపక అధ్యక్షులు, ఎ.పి. కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
శ్రీ రుద్రపాటి శోభాచంద్ గారు M.Sc., B.Ed. మండల విద్యాశాఖాధికారి, పొన్నూరు
శ్రీ దేవరకొండ ప్రసాదరావు గారు M.A., B.Ed. మండల విద్యాశాఖాధికారి-2, బాపట్ల
శ్రీ తాళ్ళూరి రజనీకాంత్ గారు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్నేహా క్లబ్
శ్రీ పి. సుధాకర్ గారు స్నేహా క్లబ్, ప్రెసిడెంట్, పొన్నూరు
శ్రీ సలాలుద్దీన్ గారు మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్
శ్రీమతి గురజాల రమా శ్రీనివాస్ గారు మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్
శ్రీ అమిరిశెట్టి శ్రీధర్ గారు కంటెంట్ ఓనర్, మాస్టర్ కీ టి.వి, తెనాలి
శ్రీ చేజెర్ల సతీష్ గారు PARS మెంబర్
శ్రీ కాండ్రు సురేష్ గారు బడుగు, బలహీనవర్గాల నాయకులు
శ్రీ దేవరపల్లి చెంచుబాబు గారు బి.సి.సంఘం నాయకులు
శ్రీ నందలూరి శ్రావణ్ కుమార్ గారు కరాటే అసోసియేషన్ ఎ.పి. ప్రెసిడెంట్
శ్రీ వీరమల్లు చెన్నారావు గారు కల్లు సొసైటీ ప్రెసిడెంట్
శ్రీ పేర్లి రంజిత్ కుమార్ గారు బడుగు, బలహీనవర్గాల నాయకులు
శ్రీ ఘంటా శంకరరావు గారు రిటైర్డ్ టి.సి. సౌత్‌సెంట్రల్ రైల్వే
శ్రీ గండికోట రాంబాబు గారు బి.సి. బడుగు, బలహీన వర్గాల రాష్ట్ర ఉపాధ్యక్షులు
శ్రీ ఉప్పాల వీరాస్వామి గారు బి.సి. నాయకులు
శ్రీ సూరగాని రాజశేఖర్ గారు
శ్రీ చీమలదిన్నె నారాయణ గారు బి.సి. నాయకులు
శ్రీ వక్కలగడ్డ నాగబాబు గారు
శ్రీ దాసి నాగేశ్వరరావు గారు బడుగు, బలహీన వర్గాల నాయకులు

కార్యక్రమము వివరములు
"పుస్తకము లేక చదువు ఆగకూడదు - సహకరిద్దాం"
ఉ. 9.30 చింతలపూడి, ఆర్.కె. కాంపౌండు లోని కీ.శే.రామకోటి గారి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించుట.
ఉ. 9.45 చింతలపూడి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో వందనార్పణలు చేయుట.
ఉ.10.00 బైక్ ర్యాలీతో చింతలపూడి నుండి బాపట్ల లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిఫంక్షను హాలు దగ్గరకు ర్యాలీ చేయుట.
ఉ.11.15 సభాకార్యక్రమము ప్రారంభం.
సన్మాన కార్యక్రమములు :
1) ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమము.
2) విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమము.
3) ప్రతిభా పురస్కారములు (2022-23, డిగ్రీ టాపర్స్).
4) ఉత్తమ తల్లిదండ్రుల పురస్కారము.
5) కష్టపడి పొలములు సంపాదించిన రైతులకు పురస్కారం.
6) మద్యపానము నుండి విముక్తి పొందినవారు.
7) బెస్ట్ సెంటర్ లీడర్స్‌కు పురస్కారం.
8) మన సంస్థద్వారా ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి ఎక్కువ వ్యాపారాభివృద్ధికి తోడ్పడినవారు.
9) నిస్వార్థముగా రాజకీయ సేవ చేసినవారు.
10) స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా ప్రజలకు సేవచేసినవారు.
11) పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకముల పంపిణీ.
12) బట్టల పంపిణీ (స్థానికులకు).
13) పాత్రికేయులకు సన్మానము.

ఆహ్వాన కమిటీ :
శ్రీ ఉప్పాల మురళీ గౌడ్ గారు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, PARS
డా. కాగిత వర ప్రసాదరావు గారు రాష్ట్ర క్రీడల విభాగ అధ్యక్షులు, PARS
శ్రీ కాగిత సుందరదాస్ గారు ఎ.పి.స్టేట్ టీచర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్, PARS
శ్రీ పఠాన్ రాజేష్ గారు అబ్దుల్ కలాం ఫౌండేషన్-ఛైర్మన్
శ్రీ గురజాల శ్రీనివాస్ గారు స్నేహా టి.వి, మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్, ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్
శ్రీ కటికల మోషే గారు PARS మెంబర్
శ్రీ యేపూరి భూపతి రావు గారు అధ్యక్షులు, స్నేహా క్లబ్, కర్లపాలెం, కంటెంట్ ఓనర్
శ్రీ మార్పు ఆనంద్ కుమార్ గారు PARS మెంబర్
శ్రీ ఏకసిరి నరసింహారావు గారు యానాదుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ చల్లా వెంకటేష్ గారు బి.సి. బడుగు, బలహీన వర్గాల జిల్లా యువజన అధ్యక్షులు
శ్రీ మన్యం నతానియేల్ గారు బడుగు, బలహీన వర్గాల నాయకులు
శ్రీ షేక్ తాజుద్దీన్ గారు మైనార్టీ నాయకులు

పుస్తకములు బహుకరణ : శ్రీ ఆల్మన్ రాజు శూద్ర గారు
ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి.స్టేట్ ప్రెసిడెంట్, CWC మెంబర్, PARS
శ్రీ గుమ్మడి మనోరంజన్ గారు CEO, స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

ఆహ్వానించువారు :
Sn. డా. కటికల శివభాగ్యరావు IRS (VRS)
ఫౌండర్ & ఛైర్మన్, స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్, నేషనల్ కన్వీనర్, PARS
Sn. శ్రీ కటికల వెంకటరావు IDAS, కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, జమ్మూకాశ్మీర్
Sn. శ్రీ కటికల రాంబాబు DEE, పంచాయితీరాజ్ మరియు కుటుంబ సభ్యులు

# కలెక్టర్ సుడిగాలి పర్యటన



ఆగిరిపల్లి, జూన్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి మండలంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ మంగళవారం నాడు సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్ లను పరిశీలించారు. పేదల గృహ నిర్మాణం జరిగే స్థలాలలో వ్యాపార సముదాయాల ఏర్పాటు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాన్ని నీరు కారిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమీపములో ఉన్న గృహ నిర్మాణ శాఖ, సచివాలయ సాంకేతిక సిబ్బందిని పిలిచి ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. అక్రమాలు జరిగిన, విధి నిర్వహణలో అలసత్వం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. కాలనీకి సమీపంలో నిర్వహిస్తున్న వైన్స్ షాపును తొలగించాలని ప్రజలు కోరగా, స్థానిక అధికారులు పరిశీలించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వైన్స్ షాపును వేరే ప్రాంతానికి తరలించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలో ఉన్న ఎంతో ఖ్యాతి గడించిన వరాహ పుష్కరిణి మెట్లకోనేరు ను పరిశీలించారు. పూడిక తీసి, పిచ్చిముక్కలను తొలగించి, మరమ్మతులు నిర్వహించటం ద్వారా వరాహ పుష్కరానికి పూర్వ వైభవం తీసుకురావాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని చిన్నఆగిరిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష పథకం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలయ్యేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని... అధికారులే ప్రజల వద్దకు వచ్చి ప్రతి ఇంటి వద్ద ఉన్న సమస్యలను సేకరించి తక్షణ పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లుగా తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి రకాలైన సేవలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు వర్తించని వారికి అమలు జరిగేలా చూస్తామన్నారు. సమస్యలు లేని సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అధికారులు ప్రభుత్వ సిబ్బంది అందుకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఏ దశలోనైనా విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఘాటుగా హెచ్చరించారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆగిరిపల్లి మండల తహసిల్దార్ ఉదయ భాస్కర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అనధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కంబాల శ్రీనివాస్ దాతృత్వం ఆదర్శనీయం

### త్వరలో ఆసుపత్రికి అంబులెన్స్ ని సమకూరుస్తాం



జూన్ 27 ప్రజా పాలన: గోకవరానికి చెందిన ఎన్ఆర్ఐ కంబాల శ్రీనివాస్ గ్రామంలో పలు దాతృత్వ కార్యక్రమాలు అలాగే పలు దేవాలయాలకు అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.గత కొంతకాలంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు వేసవి కాలం మొత్తం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి రోగులను వేసవి తాపం నుంచి కాపాడారు.ఎండలు తగ్గిన కారణంగా ప్రతివారం ఆసుపత్రిలోని రోగులకు మరియు గర్భిణీ స్త్రీలకు రొట్టెలు,పళ్ళు,పాలు పంచుతున్నామన్నారు.ఈ కార్యక్రమం ప్రతి వారం కొనసాగిస్తామని మరియు గ్రామాభివృద్ధికి దేవాలయాల అభివృద్ధికి మరియు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు తమ వంతు సేవ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూడా అందిస్తామని త్వరలో సొంత ఖర్చులతో అంబులెన్స్ కూడా సమకూరుస్తామని మాట్లాడారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కర్రి నూరారెడ్డి, పెనుగొండ సత్యానందం,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వనజా కుమారి మరియు తామర్ల రాంబాబు,ఇనకోటి దొర, బండి మణి పాల్గొన్నారు.

## సుందరమ్మ సత్రం భూములకు టెండర్ కమ్ కౌలు బహిరంగ వేలం పాటలు

ప్రజా పాలన జూన్ 27, గోకవరం: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సుంద్రమ్మ సత్రం భూములు టెండర్ కం బహిరంగ వేలం పాటలు భారీ పోలీస్ బందోబస్తు నడుమ మంగళవారం



మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సంబంధిత శాఖ అధికారుల సమక్షంలో 67.56 ఎకరాలకు ఆరు సంవత్సరాల పాటు పౌలు చేసుకునేందుకు నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలం పాటలు ద్వారా రూ 14.77,028 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. 7 ఎకరాల మెరక ను వేలంపాటలో దోసపాటి సుబ్బారావు రూ 90,000వేలకు పాడగా, టెండర్ ద్వారా ఇందుకూరి విశ్వనాథరాజు రూ 1,20,500 లక్షలకు సొంతం చేసుకున్నారు. 15.62ఎకరాల మెరక ను వేలంపాటలో నక్క నాగరాజు రూ 2,03,000లక్షలకు పాడగా, టెండర్ ద్వారా ఉంగరాల మణిరత్నం రూ 5,61,114 లక్షలకు కైవశం చేసుకున్నారు. 25 ఎకరాల మెరక ను వేలంపాటలో భాషపంగు రమేష్ రూ 3,01,000 లక్షలకు పాడగా, టెండర్ ద్వారా పాటి రామారావు ( రాంబాబు) రూ 3,48,300 లక్షలకు సొంతం చేసుకున్నారు. 8.94 ఎకరాల మేరకను వేలం పాటలో భాషపంగు రమేష్ రూ 2,11,000 లక్షలకు కైవశం చేసుకున్నారు. 5 ఎకరాల మేరక ను వేలంపాటలో ప్రణయ్ వర్మ రూ 1,20,000లక్షలకు పాడగా, టెండర్ ద్వారా దోసపాటి సుబ్బారావు రూ 1,25,000 లక్షలకు కైవశం చేసుకున్నారు. 6 ఎకరాల మేరకను వేలం పాటలో నామా రాంబాబు రూ 1,06,000 లక్షలకు పాడగా, టెండర్ ద్వారా పాటి పాండు కుమార్ రూ 1,11,114 లక్షలకు సొంతం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, రైతులు,రైతు కూలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రమైన లింగంగుంట నందు జిల్లా ప్రభుత్వ హాస్పటలను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా 57 కోట్లతో రూపాయల మంజూరు..



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 27 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా లింగంగుంట నందు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ నందు 4 ఎకరాల స్థలమును ఈ రోజు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ మరియు ఏ పీ ఎం ఎస్ ఐ డి సి సంబంధించిన అధికారులతో కలిసి హాస్పటల్ కు కేటాయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు, అనంతరం డా.గోపిరెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ హాస్పటలను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా విస్తరణ చేయుటకు 57 కోట్లతో రూపాయల మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి నరసరావుపేట నియోజకవర్గం తరఫున ధన్యవాదాలు, ప్రస్తుతం ఈ హాస్పటల్లో 200 పడగలతో ప్రారంభించటమైనది ఇప్పటికే ఈ హాస్పటల్లో 25 మంది డాక్టర్లతో సుమారు 700 నుంచి 1500 ఓపిలతో మరియు 250 ఇన్ పేషంట్లతో అదేవిధంగా 15 మంది పీజీ స్టూడెంట్స్ ను కూడా నియమించడం జరిగింది. ప్రభుత్వ వారి జీవోతో నూతన విస్తరణలో మరో 200 పడగల లతో మరియు అదేవిధంగా పట్టణంలో గవర్నమెంట్ హాస్పటల్ నందు 100 పడకల కలవు వీటితో పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రమైన జిల్లా ప్రభుత్వ హాస్పటల్లో మొత్తం 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడమైనది. రాబోయే నూతన విస్తరణ హాస్పటల్లో తల్లి పిల్లల గల ప్రత్యేక విభాగము, %వీ=×% స్కానింగ్ మరియు సిటీ స్కానింగ్ సుమారు 10 నుంచి 15 గాల మార్చురోలు, అత్యధిక వివిధ రకాల పరికరాలతో ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడమైనది అని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సూపర్డెంట్ గారు మరియు ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులు, డాక్టర్ శేషి రెడ్డి గారు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా నేత్ర వైద్య శిబిరం



నూజివీడు, జూన్27, ప్రజాపాలన ప్రతినిధి: అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఫౌండేషన్ ప్లస్ స్కూల్ (ఎలిమెంటరీ స్కూల్) ఆవరణంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి వెంకట రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి వెంకట రవీంద్ర మాట్లాడుతూ తన సోదరుడు అట్లూరి నరేంద్ర 53వ జయంతిని పురస్కరించుకొని నూజివీడు అమెరికన్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భౌతికంగా తన సోదరుడు నరేంద్ర లేకపోయినప్పటికీ, తాము చేసే సేవా కార్యక్రమాలలో చిరంజీవిగా ఎల్లకాలం జీవించే ఉంటారని వివరించారు. రాజకీయాలకు అతీతంగా తన సోదరుడు నరేంద్ర చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, వాటిని కొనసాగించే మార్గంలోనే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా, అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించటం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 375 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 107 మందికి కళ్ళజోళు ,, 75 మందికి ఆపరేషన్లకు డాక్టర్లు సిఫార్స్ చేశారు. వారందరికి ట్రస్ట్ తరుపున ఉచితంగా మందులు, కళ్ళజోళ్లు పంపిణీ చేయడమే కాకుండా ఉచితంగా 75 మందికి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటాస్ యూనిట్ సిఈఓ, ప్రెసిడెంట్, ఆప్తమాలజిస్టు డా.జెమ్మధ్ షాహిన్, జిఎంహెచ్ హాస్పిటల్ కంటి పరీక్ష వైద్యులు ప్రభు దత్తం, కాకోలి ఏలియా, మాజీ సర్పంచ్ కిశోర్, వెంకటేశ్వరరావు, గోగినేని మధు, శివ, నాగరాజు, రాజబాబు, శివాజీ, కాంతరావు, ట్రస్ట్ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## వరదలొస్తే ఎలా..?

(మొదటిపేజీ తరువాయి)

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సర్వస్వం కోల్పోతున్నా నిర్వాసితులను ప్రతి ఏటా వరదల్లో నిండా ముంచుతున్నా రేనేది జగమెరిగిన సత్యం. ఇలా ప్రతి ఏడాది వరదల్లో మునిగి తీవ్రంగా నష్టపోతున్న ప్రభుత్వాలు మాత్రం నిర్వాసి తుల పట్ల కనికరం చూపడం లేదు. ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారం భం నుండి నిర్వాసితులకు నష్ట పరిహారం, పునరావాసం కోసం ప్రభుత్వాలు అనేక సర్వేలు చేసినప్పటకీ నేటీకి ఏ ఒక్క గ్రామానికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లింపు లేదు అలాగే పునరావాసం కల్పించలేదనడంలో ఎటువంటి సందేహం లేదు. చింతూరు మన్యంలోని విఆర్ పురం, కూనవరం మండలాల్లోని సుమారు 41.15 కాం టూర్లో 15 గ్రామాలకు గానుపరిహారం, పున రావాసంకల్పించ డాని కి 2017 వ సంవత్స రం నుండి నేటీ వరకు అనేక మార్లు సర్వేలు చేస్తూ కాలయా పన చేస్తున్నారనే తప్ప నేటీకి ఏ ఒక్క నిర్వాసిత కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తర లించిన దాఖలాలు లేవు.

పోల వరం నిర్వాసిత గ్రామాల్లో గత 8 సంవత్సరాలగా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం విఆర్ పురం మండ లంలోని14 గ్రా మాలకు గాను 2 వేల 1 వంద 28 కుటుంబా లకు ఆవార్డు ఇచ్చారే తప్ప ఏ ఒక్క కుటుం బాన్ని తరలించ ల?దు. కూనవరం మండలం లోనిబోజ్జరాయి గూ డెం గ్రా మం పరిస్థితి కూ డా ఇదే రీతిలో ఉ ందన దంలో ఏ సందేహం లేదు. ఈ గ్రామంలో మొత్తం 216 నిర్వాసిత కుటుం బాలు ఉండ గా వీరిన సైతం ప్రతి ఏటా వరదల్లో ముంచుతున్నారే తప్ప తరలించేందకు మాత్రం చర్యలు చేపట్టడం పోగా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పరిహారం అందని నిర్వాసితులు సైతం లేకపోల??టదని నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే సర్వేల పేరుతూ కాలయాపన చేస్తూ తరలిం పులో తీవ్ర జాప్యం చేస్తుండటం తో వరదలు వచ్చిన ప్రతిసారి నిర్వాసితుల పాలిట ఈ వరద లు శాపంగా మారుతున్నాయి. ప్రతి ఏడాది వరదల్లో మునుగుతున్నా ము తప్ప మాగోడు ఏ నాథుడు పట్టించుకోవడం లేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

**అదిగో పరిహారం.. ఇదిగో పునరావాసం**

పోలవరం ప్రాజెక్టు నిర్మా ణంలో నిర్వాసితులుగా మారిన ప్రజలను ప్రభుత్వాలు మోసపూ రిత మాటలతో కాలం గడుపుతున్నా యని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసితులకు పరిహారం ఇచ్చి పునరావాసం కల్పిస్తామని 2019 వ సంవత్సరం నుండి గత 6 సంవత్సరాలుగా మండల స్థాయి తహసీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు, ఎమ్మెల్యే నుండి రాష్ట్ర మంత్రుల వరకు అదిగో పరిహారం ఇదిగో పునరావాసం అని మాయమాటలు చేపుతూ 6 సంవత్సరాలు గడేపే శారే తప్ప ఏ ఒక్క గ్రామాన్ని తర లించ ల?క పోయారు. మార్చి పోతే ఏప్రిల్ తర్వాత మే, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చెప్పుకుంటూ వరదలు అయ్యేంత వరకు పాడిందే పాడారా పాసిపళ్ళ భద్ర య్య అన్న చందంగా 6 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వర కు పూర్తిస్థాయిలో పరిహారం అందకపోగా పునరావాసం కూ డా కల్పించలేని పరిస్థితి దాపురించింది. అధికారులు మంత్రు లు నెల పేరు మాత్రమే ప్రకటిస్తారు, సంవత్సరం అనేది ప్రక టించరు, ఇలా నిర్వాసితులు పట్ల అధికారులు, ప్రజాప్రతి నిధులు మోసపూరిత ప్రకటనలు చేస్తూ కాలం వెటల్లదీస్తున్నారని నిర్వసితులు ఆరోపిస్తున్నారు.

## పజా పంపిణీ ద్వారా చిరుధాన్యాలు పంపిణీ చేయాలి : మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ ఎం.డి.వీర పాండ్యన్, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, శ్రీకాకుళం జే.సి. నవీన్ కుమార్, అనకాపల్లి జే.సి. జాన్వీ, ఆరు జిల్లాల పౌరసరఫరాల అధికారులు, తూనికలు కొలతల అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దీనిలో భాగంగా చిరు ధాన్యాలు పండించడం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించి, వారు చిరుధాన్యాల సాగు చేపట్టేలా ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. చిరు ధాన్యాలు పండించే రైతులకు తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, మద్దతు ధర కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామన్నారు.

## పవన్ కు స్వల్ప అస్వస్థత..

### భీమవరం నేతల భేటీ వాయిదా



భీమవరం : వారాహి యాత్రలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాలో వారాహి యాత్రలో భాగంగా పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో పెదఅమిరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ ఉపవాస దీక్షలో ఉన్నారు. దీంతో నీరసంతో స్వల్ప అస్వస్థతకు గురైనట్లుగా సమాచారం. పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఉదయం 11 గంటలకు భీమవరం నియోజకవర్గ నేతలతో నిర్వహించాల్సిన భేటి వాయిదా పడింది. మద్యాహ్నం తరువాత ఈ భేటీ జరగనుంది.

## నేడు నూజివీడులో శ్రీశ్రీ జగన్నాథ రథయాత్ర



నూజివీడు, జూన్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహించేందుకు సకల సన్నాహాలు పూర్తి చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ తెలిపారు. నూజివీడు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆధ్వర్యంలో ఇస్కాన్ వారి నిర్వహణలో శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర బుధవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. సంప్రదాయ బద్ధంగా రాజీవ్ సర్కిల్ నుండి రథయాత్ర ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్, శ్రీ ధర్మ అప్పారావు కళాశాల సమీపంలోని శ్రీ రాజగోపాల స్వామి వారి ఆలయం వరకు రథయాత్ర కొనసాగుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఐదు రకాల హారతులు, 108 రకాల వంటకాలతో మహా నైవేద్య సమర్పణ, సహాయ సహకారాలు అందించిన వారికి సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రథయాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఝాన్సీ, పైడి అనిల్ కుమార్, స్వామీజీ, భక్తులు పాల్గొన్నారు.

## లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ ప్రభంజనం



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్.: ఇండియన్ నేషనల్ అబాకస్ కాంపిటీషన్ పోటీల్లో శ్రీకాళహస్తి లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ ప్రభంజనం. శ్రీకాళహస్తిలోని లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ నుంచి అబాకస్ పోటీల్లో 28 మంది విద్యార్థులు చెన్నైలోనీనందంభాకం, ట్రేడ్ సెంటర్ కన్వెన్షన్ హాల్ నందు ఈ పోటీలు నిర్వహించారు. నాలుగవ లెవెల్ నుండి ఏడవ లెవెల్లెవెల్ వరకు పాల్గొని విజేతలుగా నిలిచారు. నాలుగో లెవల్ విజేత పవన్ కుమార్, శ్రీ యషిత, ఆనంద సాయి, ఐదవ లెవెల్ విజేతలు మస్తాన్ సాయి, రోహిత్ ,సాత్విక సాయి, ప్రేక్షత, ఏడవ లెవల్లో మోహిత కుమార్ అబాకస్ ఛాంపియన్ నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ మాస్టర్ ఇన్స్టిట్యూట్ అధినేత ముని కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి వలన నాకు ఇంత మంచి పేరు రావడానికి విద్యార్థులు యొక్క ప్రతిభ కారణం అని తెలిపారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలవాలంటే అబాకస్ తప్పనిసరి నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థుల యొక్క ప్రతిభకు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గడప గడపకు కార్యక్రమం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.:రాజుల పాలెం సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గడప గడప కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రాజుల పాలెం గ్రామ ప్రజలు గజమాలతో ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రజల యొక్క వినతులు స్వీకరించారు, గ్రామం యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఆ గ్రామానికి కావలసిన వస్తువులను సరివేగంగా పునరుద్దించాలని అధికారులను ఆదేశించారు. గడప గడప కార్యక్రమంలో ఏర్పేడు మండల కార్యకర్తలు నాయకులు, తోకల రవిచంద్ర, జడ్పిటిసి తిరుమలయ్య, అయితే పల్లి గురునాథం, సింగల్ విండో మాజీ చైర్మన్ నాగార్జున రెడ్డి, బహుజన్ ఈశ్వర్, ఎంపీపీ గీత, ఏర్పేడుఎంపీటీసీ భరత్ కుమార్, రాజుల పాలెం సర్పంచ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు**
**నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఏలూరితోనే సాధ్యం**
**మాలల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యం**



పర్చూరు, జూన్ 27, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే, అలాగే పర్చూరు నియోజక వర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు తోనే సాధ్యపడుతుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు అన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశానుసారం, మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరుగుతున్న, మాలల ఆత్మగౌరవ సమావేశంలో పాల్గొనడానికి, పర్చూరు నియోజకవర్గం నుండి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, మాలలు భారీ సంఖ్య లో తరలి వెళ్లారు. కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు, టిడిపి బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్య దర్శి బత్తుల శ్రీనివాసరా వు, టిడిపి చిన్నగంజాం మండ ల అధ్యక్షులు పొద వీరయ్య లు మాట్లాడుతూ, వైసిపి అరాచక పాలనకు వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైందని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని, మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు, వారి అభ్యున్నతికి చేపట్టనున్న చర్యలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించేందు కు, టిడిపి అధిష్టానం వారు, మాలల ఆత్మ గౌరవ సమావేశం ఏర్పాటు చేశారన్నారు.ఛలో మంగళగిరి పేరిట జరుగుతున్న, మాలల ఆత్మీయ సమావేశానికి తరలి వెళ్తున్న, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుల వాహనాలను, తెలుగుదేశం పార్టీ చిన్నగంజాం మండల అధ్యక్షులు పొద వీరయ్య, టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు లు జెండా ఊపి, ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి ఎస్సీ సెల్ నేతలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నారై దంపతుల సేవా దృక్పథం ప్రశంసనీయం

**మాతృభూమి పట్ల ఎన్ఆర్ఐ దంపతుల అభిమానం ఆదర్శనీయం**
**పేద విద్యార్థులకు చేయూత స్ఫూర్తిదాయకం**



చీరాల, జూన్ 27, ప్రజాపాలన : ఎన్నారై దంపతుల సేవా దృక్పథం ప్రశంసనీయమని, మాతృభూమిపై అభిమానం తో, తమ ఊరిలోని పేద విద్యార్థులకు, చేయూతని అందించటం స్ఫూర్తిదాయకమని, కళాశాల ప్రతినిధులు అభినందించారు. చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల లో, కళాశాలకు ప్రతి ఏటా సహకరిస్తున్న, దాతలైన ఎన్నారై దంపతులకు మంగళ వారం ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. గత పదేళ్లగా కళాశాల విద్యార్థులకు, ఏర్పాటుచేస్తున్న అన్నదాన కార్యక్రమంలో,సహకరిస్తున్న దాతలు దారా శ్యాంసుధాకర్,సుదీప్తి దంపతులను, కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా పలువురు కళాశాల ప్రతినిధు లు మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యకోసం, సాయమందించాలనే మంచి మనస్సుతో,ముందుకు రావడం గొప్పవిషయమన్నారు. గత పదేళ్లుగా కళాశాల అభివృద్ధి కి, అన్ని విధాలుగా సాయపడుతు న్న, సేవా దృక్పథం కలిగిన ఎన్నారై దంపతులు శ్యాంసుధా కర్, సుదీప్తిలు ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ప్రతి విద్యార్థి కూడా, కృషి పట్టుదలతో కష్టపడి చదువుకొని, ఉన్నతంగా ఎదిగి, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, జయశీల రావు, ఎజ్రా, పుష్పరాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు వేగ వంతం చేయాలి

**చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి**



చీరాల, జూన్ 27, ప్రజాపాలన : నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ఏమాత్రం నిర్లక్ష్యం గా వ్యవ హరించినా, సహించే ప్రసక్తే లేదని, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సున్నితం గా అధికారులను హెచ్చరించా రు. చీరాల మున్సిపల్ పరిధి లో స్వర్ణ గేటు రైల్వే ట్రాక్ దగ్గర జరుగుతున్న, రైల్వే ట్రాక్ మూడవ లైను పనులను, అలాగే అనుబంధంగా అక్కడ చేస్తున్న డ్రైన్స్, ఎల క్ట్రికల్ పనులను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు.ఆ పరిధిలోని డ్రైన్స్ విద్యుత్ పనులను త్వరిత గతిన పూర్తిచేసి, ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పనులను త్వరగా పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు.చీరా ల మున్సిపల్ పరిధిలో ఎఫ్ సి ఐ గోడౌన్స్ దగ్గరనుండి, ఈపూరుపాలెం స్ట్రెట్ కట్ వరకు, మొత్తం డ్రైన్ వాటర్ వెళ్ళు, డ్రైనేజి కాలువ పూడిక తీత పనులను,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ. ఐసయ్య, ఎలక్ట్రికల్ ఏ.డి. శ్రీనివాసులు,మునిసిపల్ ఏ.ఇ. కట్టా రవి, రైల్వే డిపార్ట్మెంట్ ఏ.ఇ.లు మోహన్, ఠాగూర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా ఐ మెడికల్ క్యాంప్



నూజివీడు, జూన్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శిబిరానికి హాజరైన గ్రామం, పరిసర ప్రాంతాలలోని ప్రజలను వైద్య బృందం పరీక్షించింది. పరీక్షల అనంతరం రోగులకు మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్దరపోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరి రవీంద్ర, మాజీ సర్పంచ్ కిషోర్, గొల్లపల్లి గ్రామ పెద్దలు, అట్లూరి ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



నూజివీడు, జూన్27, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో జులై,1వ తేదీ నుండి జులై, 30 వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష పథకంపై ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా సర్వే చేపడుతున్న ఇంటి వద్దకు స్వయంగా కలెక్టర్ వెళ్లి వాలంటరీలు నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వేలో పొందుపరిచిన అంశాన్ని వాలంటీర్ ను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తి చేసిన వారికి టోకెన్ల రూపంలో రసీదును అందజేయాలని ఆదేశించారు. గ్రామంలో జగనన్న సురక్ష సమావేశం ఎప్పుడు జరుగుతున్నది తెలియజేస్తున్నారా అని ప్రశ్నించారు. అనంతరం గ్రామ సచివాలయానికి వెళ్లి సర్వే నమోదుకు సంబంధించిన వెబ్ సైట్ ను డిజిటల్ అసిస్టెంట్ తో ఓపెన్ చేయించి పొందుపరిచిన అంశాలను పరిశీలించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి జూలై 30 తేదీ వరకు నెలరోజులు నిర్వహించే జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అర్హత ఉండి ధ్రువపత్రాలు సమర్పించని కారణంగా సంక్షేమ పథకాలు పొందలేకపోయిన ప్రజల వివరాలను సచివాలయంలోని వాలంటీర్లు తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి జూన్ 30వ తేదీ వరకు సర్వే చేపట్టి దరఖాస్తులను సేకరిస్తారని తెలిపారు. వీటిలో 11 రకాల సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం, సిసిఆర్సి కార్డులు తదితర సేవల దరఖాస్తులను అందిస్తారని తెలిపారు."జగనన్న సురక్ష" కార్యక్రమంపై ముందుగా మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించకుండా ధ్రువపత్రాలను ఉచితంగా పొందవచ్చున్నారు. గ్రామంలో జరిగే జగనన్న సురక్ష షెడ్యూల్ ను గ్రామ సచివాలయం నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారని ఆ తేదీలలో అధికారులు బృందాలుగా వస్తారని తెలిపారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి వెంకటరత్నం, తాసిల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీవో పి.శంకర్రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


## మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 28, జూన్ 2023

# ప్రభుత్వ వైఫల్యాలకు బలి అవుతున్న 'సీమ'

రెండుతెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పంచాయతీలో కేంద్ర జలవనరుల శాఖ, విభజన చట్టం మేరకు ఏర్పడి చట్టబద్ధత గల కృష్ణా యాజమాన్య బోర్డు బంతాట ఆడుకొంటున్నాయి. దీనిని నిలదీసే స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేదు. ఫలితంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కన్నా అంతిమంగా నష్టపోయేది గొంతెండి పోతున్న రాయలసీమ మాత్రమే. ప్రతి అంశానికీ తెలంగాణ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదలను షరతుగా పెడుతోంది. రాష్ట్ర విభజన తర్వాత ఆరు నెలల లోపల కేంద్ర ప్రభుత్వం యాజమాన్య బోర్డును నియమించి నోటిఫై చేయవలసి ఉంది. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు బోర్డు నియామకాన్ని అంగీకరించేది లేదని తెలంగాణ మోకాలడ్డటంతో కేంద్ర ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. వాస్తవంలో ట్రిబ్యునల్ తీర్పుకు, బోర్డు నియామకానికి సంబంధమే లేదు. అవశేష ఆంధ్రప్రదేశ్ చేసుకున్న పుణ్యమో గాని బచావత్ ట్రిబ్యునల్ తన తీర్పులో కృష్ణా జలాలను ప్రాజెక్టుల వారీగా కేటాయించింది. 1956 అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం కింద నియామకమైన ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు పోగా మిగులు జలాలు వుంటే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని, నీటి ఎద్దడి రోజుల్లో ప్రోటోకాల్ ప్రకారం నిర్ణయించాలని రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89లో స్పష్టంగా ఉంది. అలాంటప్పుడు ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు వేచివుండాలనే తెలంగాణ వాదనకు ప్రాతిపదిక లేదు.రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 సబ్ సెక్షన్ 8(1)మేరకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ విషయంలో కూడా పూర్తి స్పష్టత ఉంది. ట్రిబ్యునల్ కేటాయింపుల మేరకు యాజమాన్య బోర్డు కృష్ణా జలాలను రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పంపిణి చేయవలసి ఉంది. ప్రస్తుతం బచావత్ అవార్డు అమలులో ఉంది. ఈ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణకు 299.99 టిఎంసిలుగా నీటి కేటాయింపులు చేసింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఏడాది ఈ పద్ధతిని రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. యాజమాన్య బోర్డు ఏర్పడి, నోటిఫై చేసిన సందర్భంలో కూడా తెలంగాణ ఫిఫ్టీ ఫిఫ్టీ వాటా సిద్ధాంతం తెరమీదకు తెచ్చినా, యాజమాన్య బోర్డు అంతక్రితం అమలులో ఉన్న ప్రకారమే నీటిని పంపిణీ చేసింది. ఇంత జరుగుతున్నా మన రాష్ట్ర జలవనరుల మంత్రి రాజకీయంగా నోరు విప్ప లేదు. తాజాగా తెలంగాణ తిరిగి ఫిఫ్టీ ఫిఫ్టీ వాటా తెర మీదకు తెచ్చి, పేచీకి దిగితే చట్టబద్ధత కలిగిన యాజమాన్య బోర్డు చట్టం మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించకుండా, ఈ అంశాన్ని కేంద్ర జలవనరుల శాఖ దృష్టికి గత మే నెలలో తీసుకెళ్లింది. తమాషా ఏమంటే కేంద్ర జలవనరుల శాఖ తిరిగి బోర్డు అభిప్రాయం కోరుతూ తాజాగా లేఖ రాసింది. తొలుతనే యాజమాన్య బోర్డు రాష్ట్ర విభజన చట్టం ఏం చెబుతోందో కేంద్ర జలవనరుల శాఖకు ఎందుకు తెలపలేదు? రాజధాని అంశంలో విభజన చట్టంలో ఉన్న ఒకే ఒక పదం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల విధానానికి కళ్లెం వేసినట్లే, తెలంగాణతో అంతర్ రాష్ట్ర జల వివాదాలపై కూడా రాష్ట్ర విభజన చట్టంలో అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ఊరట కలిగించే కొన్ని సెక్షన్‌లు ఉన్నాయి.కృష్ణా నదిపై గల రిజర్వాయర్లకు చెందిన రూల్ కర్వ్ ముసాయిదా గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్నా సంతకం చేసేందుకు తెలంగాణ నిరాకరిస్తోంది. దీనిపై సంతకం చేయాలంటే బోర్డు నోటిఫై మేరకు ప్రాజెక్టులను బోర్డుకు అప్పజెప్పాలంటూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఆంధ్రప్రదేశ్ కేవలం 34 టిఎంసిలు మాత్రమే తీసుకొనే విధంగా బోర్డు కట్టడి చేయాలనే అర్థం పర్థం లేని షరతు విధిస్తోంది. గత ఏడాది బోర్డు నియమించిన ఆర్ఎంసి రూపొందించిన ముసాయిదాలో జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు శ్రీశైలంలో కనీస నీటిమట్టం 854 టిఎంసిలుగా ఉండాలని, తొలుత తాగు, సాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి మాత్రమే విద్యుదుత్పత్తి చేయాలని నిబంధన పొందుపర్చింది. కానీ దీనిని ఇరు రాష్ట్రాలు పాటించడం లేదు. వరద రోజుల్లోనైనా రాయలసీమలో నీరు నిల్వ చేసుకొనే వనరుల నిర్మాణం గత నాలుగేళ్లలో స్తంభించిపోయింది. చచ్చీ చెడీ అవుకు టన్నెల్ ఒక్కటి పూర్తి చేశారు. మరోవైపు తెలంగాణ గోదావరి నదిపై విచ్చలవిడిగా ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తూ గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు నీళ్లు తరలిస్తోంది. అదే సమయంలో రాయలసీమ ముంగిట కృష్ణా జలాలు వెల్లువెత్తుతున్నా ఎండమావుల్లో నీటిని వెతకటంగా మిగులుతోంది. ఇంకోవైపు వందల టిఎంసిల గోదావరి జలాలు సముద్రం పాలౌతున్నా ఆ నీటిని రాయలసీమ లాంటి మెట్ట ప్రాంతాలకు నీటి ఎద్దడి రోజుల్లోనైనా తరలించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం చేయడం లేదు. టీడీపీ హయాంలో చేపట్టిన గోదావరి%--%పెన్నా అనుసంధానం ఈ నాలుగేళ్ల కాలంలో పురోగతి సాధించి వుంటే కృష్ణా జలాల అంశంలో తెలంగాణ జగమొండిగా వ్యవహరించినా, ఈ పంచాయతీ పరిష్కారమయ్యే లోపు రాయలసీమకు ఎంతో కొంత ఊరట ఉండేది.రాష్ట్ర విభజన చట్టం మేరకు ఇరు రాష్ట్రాలు అటు గోదావరి, ఇటు కృష్ణాపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలంటే ముందుగా ఆయా నదీ బోర్డులకు డిపిఆర్‌లు సమర్పించాలి. తదుపరి అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందాలి. అప్పుడు మాత్రమే ప్రాజెక్టులకు కేంద్ర జలసంఘం అనుమతి ఇస్తుంది. కాని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ అంశంలో డొంకతిరుగుడు దారులు చేపట్టారు. 2013లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కృష్ణానదిపై ఉన్న 'జూరాల' నుంచి 70 టియంసిలు నీళ్లు ఎత్తిపోతలకు డిపిఆర్ తయారు చేయమని జీవో ఇచ్చారు. కాని కేసీఆర్ జూరాలకు దిగువన 180 కిలోమీటర్లలో శ్రీశైలం జలాశయం నుంచి 90 టియంసిలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 2015లో పరిపాలన అనుమతి ఇచ్చి, ఇది పాత ప్రాజెక్టు అని దబాయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ ప్రభుత్వానికి ఆ మాత్రం చాకచక్యం లేకుండా పోయింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రచారం కోసం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి మొదలుపెట్టి తుదకు కోల్డ్ స్టోరేజ్‌లో పడేసింది. అలా కాకుండా ఈ పాటికే ఉన్న ముచ్చుమర్రి విస్తరణ పథకం చేపట్టివుంటే మనమూ పాత ప్రాజెక్టని ముందుకు వెళ్లేవాళ్లం. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో కూడా కేసీఆర్ ముందు చూపుతో వ్యవహరించారు. 2019 ఎన్నికల ముందు నుంచే కేసీఆర్ తనదైన వ్యూహంతో జగన్మోహన్ రెడ్డి గెలుపునకు అన్ని రకాలుగా సాయపడ్డారు. చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితే ఇబ్బందులు ఉంటాయని ఊహించి, జగన్ ముఖ్యమంత్రి కాగానే అలాయ్ బలాయ్‌కి తెర తీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి జగన్‌ని ఆహ్వానించి, కాళేశ్వరం కొత్త ప్రాజెక్టు కాదని కలరింగ్ ఇస్తూ అపెక్స్ కౌన్సిల్ గండం లేకుండా చేసుకున్నారు. గోదావరి బేసిన్ నుంచి తెలంగాణ 240 టియంసిలు కృష్ణా బేసిన్‌కు తరలిస్తోందని, అందులో వాటా కోసం తెలుగుదేశం హయాంలో గోదావరి బోర్డు వద్ద ఏపీ ప్రభుత్వం పెట్టిన పంచాయతీ వైసీపీ పాలనలో అట కెక్కింది.

# ప్రాదేశిక అసమానతలు

# పేలవమైన అభివృద్ధితో దిగజారిన తెలంగాణ

## స్కైవాక్ సరే సామాజిక తెలంగాణ ఎప్పుడు ?

ఉప్పల్ చౌరస్తాలో అత్యద్భుతంగా ఎంతో విశాలంగా రూ.36.50 కోట్ల వ్యయంతో స్కైవాక్‌ను హెచ్ఎండీఏ నిర్మించింది. దేశంలో అతిపొడవైన స్కైవాక్‌లలో ఒకటైన దీనిని మంత్రి కేటీఆర్ సోమవారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటైన ఉప్పల్ చౌరస్తాలో పాదచారులు రోడ్డు దాటడం అంత సులువు కాదు. నలువైపులా నుంచి వచ్చే వాహనాలతో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఇక సెలవు రోజులు, పండుగ సీజన్‌లో అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దీంతో పాదచారులు నానా అవస్థలు పడాల్సి వస్తున్నది. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ చౌరస్తాలో అత్యద్భుతంగా ఎంతో విశాలంగా రూ.36.50 కోట్ల వ్యయంతో స్కైవాక్‌ను హెచ్ఎండీఏ నిర్మించింది. ఎక్కడా రోడ్డు దాటే అవసరం లేకుండా.. అటు నుంచి ఇటు వైపు.. ఇటు నుంచి అటు వెళ్లేందుకు వీలుగా 665 మీటర్ల పొడవు, 4 మీటర్ల వర్టికల్ వెడల్పు, ఆరు మీటర్ల ఎత్తులో బస్టాపులు, మెట్రోస్టేషన్‌ను కలుపుతూ.. ఈ కాలినడక వంతెనను నిర్మించారు. 8 చోట్ల లిఫ్ట్‌లు,4 ఎస్కలేటర్స్, 6 చోట్ల మెట్ల సౌకర్యాన్ని కల్పించారు. నాగోల్ రోడ్డు, రామంతాపూర్ రోడ్డు, జీహెచ్ఎంసీ థీమ్ పార్క్, జీహెచ్ఎంసీ ఆఫీసు సమీపంలోని వరంగల్ బస్టాప్, ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉప్పల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఏర్పాటు చేశారు. దీని నిర్మాణానికి 1,000 టన్నులకు పైగా స్టీల్‌ను వినియోగించారు.

రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియమాలు (నీరు, నిధులు, ఉద్యోగాలు) అందించడమే రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యం కానీ ఆయన (కేసీఆర్) హామీ ఇచ్చి అమలు చేయడం లేదు. సచివాలయం నిర్మాణం, బతుకమ్మ చీరల పంపిణీ, యాదాద్రి అభివృద్ధికి నిధులు వెచ్చించడం దృష్టి కేంద్రీకరించిన కేసీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగం, ఉపాధి లేక యువత తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో పదహారు వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పదివేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉంది విశ్వవిద్యాలయాల్లో శ్మశాన ప్రశాంతత నెలకొంది. సర్కారు బడులలో సకల వసతులు అని ప్రచార ఆర్భాటాలకు పరిమితమై, తన అనుచరగణం నిర్వహిస్తున్న ప్రయివేటు కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున సహకారం అందిస్తూ విద్యా వ్యాపారాన్ని పోషిస్తూ బహుజనులకు విద్యను దూరం చేసి సర్వనాశనం చేశారు. సుస్థిర అభివృద్ధి మా డిఎన్ఏ లో ఉందని నగరమంతా డప్పు కొట్టుకుంటున్నారు.

భారతదేశంలో పట్టణీకరణ మరియు రంగాల అసమానతలను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా స్థిరమైన పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సరసమైన గృహాలపై దృష్టి సారించడం. పరిశ్రమ అవసరాలు మరియు శ్రామిక శక్తి సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పెంపొందించడం, ఎక్కువ చేరిక మరియు ఉపాధిని నిర్ధారించడం. వలస ఒత్తిళ్లను తగ్గించేందుకు వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థల వైవిధ్యాన్ని ప్రోత్సహించే విధానాలను అమలు చేయడం. సంస్కరణల ద్వారా అనధికారిక రంగం అధికారికీకరణను ప్రోత్సహించడం, కార్మికులకు మెరుగైన వేతనాలు, సామాజిక భద్రత మరియు క్రెడిట్ మరియు శిక్షణ పొందడం. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి వెనుకబడిన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పారిశ్రామికీకరణలో పెట్టుబడి పెట్టడం ద్వారా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం. ఈ సమస్యలను పరిష్కరించడం ద్వారా, భారతదేశం పట్టణీకరణ ప్రయోజనాలను ఉపయోగించుకోవచ్చు, రంగాలలో సమానమైన వృద్ధిని ప్రోత్సహించవచ్చు మరియు మరింత సమగ్రమైన మరియు స్థిరమైన అభివృద్ధి పథాన్ని నిర్ధారిస్తుంది. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ, సవాళ్లు పరిమితులు ఉన్నాయని గుర్తించడం చాలా అవసరం. వృద్ధిలో చేరికను సాధించడంలో తెలంగాణ ఇబ్బందులు ఎదుర్కుంటోంది. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ, తెలంగాణలో ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి మరియు ఆర్థిక అవకాశాలు హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకరించబడతాయి, అయితే గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాలు మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ ఉపాధి అవకాశాలను పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. పట్టణ-గ్రామీణ విభజనను తగ్గించడం అన్ని ప్రాంతాలలో సమతుల్య అభివృద్ధిని నిర్ధారించడం ఒక ముఖ్యమైన సవాలుగా మిగిలిపోయింది.

భారతదేశంలోని అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ కూడా కులం, లింగం సామాజిక-ఆర్థిక నేపథ్యాల ఆధారంగా సామాజిక అసమానతలతో పోరాడుతోంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు (%ాు%లు), మరియు ఇతర వెనుకబడిన తరగతులు సహా అట్టడుగు వర్గాలు ఇప్పటికీ నాణ్యమైన విద్య, వైద్యం మరియు ఉపాధి అవకాశాలను పొందడంలో అడ్డంకులను ఎదుర్కోవచ్చు. సామాజిక అసమానతలను పరిష్కరించడానికి వెనుకబడిన సమూహాలను ఉద్ధరించడంపై దృష్టి సారించే లక్ష్య విధానాలు కార్యక్రమాలు అవసరం. తెలంగాణలో వ్యవసాయం ఒక ముఖ్యమైన రంగం, మరియు రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, తక్కువ ఉత్పాదకత, నీటిపారుదల సౌకర్యాల కొరత మార్కెట్ అస్థిరత వంటివి సమ్మిళిత వృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. వ్యవసాయ కష్టాలను పరిష్కరించడానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి రైతుల సంక్షేమాన్ని నిర్ధారించడం, రుణ ప్రాప్తిని అందించడం, వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం సమర్థవంతమైన మార్కెట్ సంస్కరణలను అమలు చేయడం చాలా కీలకం. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడినప్పటికీ, అందించబడిన నైపుణ్యాలు మరియు పరిశ్రమ అవసరాల మధ్య అమరికను నిర్ధారించడం చాలా అవసరం. నైపుణ్యం అసమతుల్యతను పరిష్కరించడం ఉద్యోగ-ఆధారిత శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహించడం ఉపాధిని మెరుగుపరుస్తుంది మరియు ముఖ్యంగా యువతకు సమ్మిళిత వృద్ధికి అవకాశాలను అందిస్తుంది. జనాభాలో గణనీయమైన భాగానికి ఉపాధి కల్పించే అనధికారిక రంగం, తక్కువ వేతనాలు, సామాజిక భద్రత లేకపోవడం మరియు అధికారిక క్రెడిట్ మరియు శిక్షణా అవకాశాలకు పరిమిత ప్రాప్యత వంటి సవాళ్లను ఎదుర్కొంటుంది. అనధికారిక రంగం యొక్క అధికారికీకరణను ప్రోత్సహించడం మరియు సహాయక విధానాలు మరియు ప్రోత్సాహకాలను అందించడం సమ్మిళిత వృద్ధికి దోహదం చేస్తుంది మరియు అనధికారిక కార్మికుల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది.

విధానాలు మరియు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వృద్ధిలో సమగ్రతను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బ్యూరోక్రాటిక్ అసమర్థతలకు సంబంధించిన సవాళ్లు, అవినీతి సరిపడని పర్యవేక్షణ ఆశించిన ఫలితాలకు ఆటంకం కలిగిస్తాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి పాలనా యంత్రాంగాలను బలోపేతం చేయడం, పారదర్శకతను నిర్ధారించడం మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడం చాలా కీలకం. ఈ సమస్యలను పరిష్కరించడానికి వివిధ రంగాలలో నిరంతర ప్రయత్నాలు, విధానపరమైన జోక్యాలు సమన్వయ చర్యలు అవసరం. ప్రాంతీయ అసమానతలు, సామాజిక అసమానతలు, వ్యవసాయ సవాళ్లు, నైపుణ్యాభివృద్ధి, అనధికారిక రంగాలను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం లక్ష్య చర్యలపై దృష్టి పెట్టాలి. తెలంగాణలో సమ్మిళిత వృద్ధిని సాధించడానికి ప్రభుత్వ సంస్థలు, పౌర సమాజ సంస్థలు ఇతర వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నాలు చాలా ముఖ్యమైనవి.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# బధిరుల జీవితాల్లో వెలుగు రేఖ

నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో అవరోధాలను పట్టుదలతో అధిగమిస్తూ... చీకట్లో సైతం వెలుగులు చూడగలిగే ధైర్యాన్ని, చైతన్యాన్ని అందించిన ధీశాలి హెలెన్ కెల్లర్. 1880 జూన్ 27న అమెరికా లోని టస్కంబియ అనే చిన్న గ్రామంలో హెన్రీ కెల్లర్, కేట్ అడమ్స్ కెల్లర్ దంపతులకు జన్మించింది హెలెన్ కెల్లర్. 19 నెలల వయస్సులోనే తీవ్ర అనారోగ్యం కారణంగా దృష్టిని, వినికిడి శక్తిని కోల్పోయింది. అలెగ్జాండర్ గ్రాహంబెల్ సూచన మేరకు బ్లైండ్ స్కూల్‌లో చేరి చదవడం నేర్చుకుంది. శస్త్ర చికిత్స ద్వారా దృష్టి పొందిన సలీవన్‌నను 1887 మార్చి 3న ఆమెకు ఉపాధ్యాయనిగా నియమించారు. సలీవన్ కృషితో... తాకడం, వాసన ద్వారా అనేక పదాలను నేర్చుకుంది. 1890లో చదవడం, రాయడం నేర్చుకుని 1904లో బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందింది హెలెన్ కెల్లర్. 1902 లోనే "స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పుస్తకాన్ని ప్రచురించి చరిత్ర సృష్టించింది. ఈ పుస్తకం 50 భాషల్లో ముద్రించబడింది. దీనిని లేడీస్ హోమ్ జర్నల్ అనే పత్రిక సీరియల్‌గా ప్రచురించింది.



చూపు లేకపోయినా, మాట వినికిడి లోపం ఉన్నప్పటికీ ఏమాత్రం భయపడకుండా వికలాంగులకు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు, చైతన్యపరచేందుకు 39 దేశాలు పర్యటించింది. అమెరికన్ సోషలిస్ట్ పార్టీలో చేరి వికలాంగులు, మహిళలు, బాలలు, కార్మికవర్గ హక్కులు సంక్షేమపై అనేక పుస్తకాలు, వ్యాసాలు రాసింది. ఆమె ఉపన్యాసాలతో అనేక మంది స్ఫూర్తి పొందారు. ఆమె రాసిన 12 పుస్తకాలు ప్రపంచంలో అనేక భాషల్లో ముద్రితం అయ్యాయి. వికలాంగులకు సేవ చేయడం కోసం తన వైవాహిక జీవితాన్ని సైతం తిరస్కరించిన గొప్ప యోధురాలు హెలెన్ కెల్లర్. 1924లో 'అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్' సంస్థను స్థాపించి ప్రపంచ దేశాలు పర్యటించి అంధుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను సేకరించింది. 'మిరాకిల్ కంటిన్యూస్' అనే హాలీవుడ్ సినిమాలో నటించి వచ్చిన నిధులను ఫౌండేషన్లో జమ చేసింది. 1933లో నేషనల్ లైబ్రరీ ఆఫ్ బ్లైండ్ సంస్థకు అధ్యక్షురాలుగా ఎంపికై అనేక పుస్తకాలను బ్రెయిలీ లిపిలో ముద్రించింది. ఆమె రాసిన అనేక పుస్తకాలు అంధులకు, బధిరులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. సలీవన్ తో పాటుగా థామ్సన్, వినరు కర్బల్లి (నర్సు) హెలెన్ కెల్లర్‌కు ఉపాధ్యాయులుగా కొనసాగారు. వికలాంగుల హక్కుల కోసం, మహిళలు, బాలలు, సోషలిజం, కమ్యూనిజం కోసం వ్యాసాలు రాయడానికి ఆమెకు సహాయం చేశారు. 1903-1965 వరకు అమెరికా అధ్యక్షులందరికీ...వికలాంగులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై లేఖలు రాసింది. ప్రతి ఒక్క లేఖకు వారందరూ తిరిగి సమాధానం పంపించారంటే ఆమె చేస్తున్న కృషి పట్ల వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనం. హెలెన్ కెల్లర్ 'ది స్టోరీ ఆఫ్ మై లైఫ్' అనే డాక్యుమెంటరీకి 1955లో ఆస్కార్ అవార్డు లభించింది. 1964లో అమెరికా అధ్యక్షుడు లిండన్ బి.జాన్సన్...హెలెన్ కెల్లర్‌ను తమ దేశ ముద్దుబిడ్డగా ప్రకటించడమే గాకుండా 'ప్రెసిడెన్షియల్ మోడల్ ఆఫ్ ఫ్రీడమ్' అనే అత్యున్నత పురస్కారాన్ని అందజేశారు. హెలెన్ కెల్లర్ జీవితాంతం చేసిన కృషికి గుర్తింపుగా అనేక దేశాలు ఆమె పేరుతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశాయి. 1968 జూన్ 1న మరణించే వరకు కూడా నిరంతరం ఆమె వికలాంగుల సంక్షేమం, హక్కుల కోసం పరితపించారు.

## గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని కృషి



గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతిపక్ష నేతలు, దిగజారుడు రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ అన్నారు. గుడివాడ 28వ వార్డు ఇందిరానగర్ కాలనీలో 60 లక్షల విధులతో నూతనంగా నిర్మించిన కల్వర్టు, మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శశి భూషణ్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. గుడివాడ చరిత్రలో నిలిచిపోయేలా వైఎస్ఆర్సిపి హయంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా శశి భూషణ్ అన్నారు. 25 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించిన వైసిపి ప్రభుత్వానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొర్నిపాటి గణపతి, వీరిశెట్టి నరసింహారావు,వైసిపి నాయకులు అడబాల అప్పారావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి ప్రజాపాలన :పట్టణంలో నిర్మాణం పూర్తి చేసుకున్న నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పరిశీలించారు. పనులు ఎంత మేరకు పూర్తయ్యాయో అధికారులను, నాయకులు కార్యాలయానికి వచ్చే మార్గాన్ని,వసతులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఆయనతో పాటు మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ సురేష్ తదితరులు ఉన్నారు.

## మానవ వనరుల మీద పెట్టుబడి పెట్టి అభివృద్ధి పరుస్తున్న జగనన్న: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: అభివృద్ధి అంటే కేవలం బిల్డింగులు, రోడ్లు,డ్రైనేజీలు మాత్రమే కాదని మానవ వనరులు అభివృద్ధి శాశ్వత అభివృద్ధి అని నమ్మి, మానవ వనరులు అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రం అవుతుందని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్ ఆదిశగా మానవ వనరుల మీద పెట్టుబడి పెడుతున్నారని ప్రముఖ విద్యావేత్త, వైయస్ఆర్ సీపీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముఖ్యమంత్రి జగన్ పేదల విద్య మీద ప్రత్యేక దృష్టి పెట్టి స్కూల్ అభివృద్ధి పరచడం, ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం, విద్యార్థుల అన్ని అవసరాలు బుక్స్, బ్యాగ్స్, యూనిఫామ్స్, వసతులు కల్పించడం తో పాటు వసతి దీవెన, విద్యా దీవెన అందిస్తూ పిల్లల చక్కగా చదువుకొని, ఉన్నత స్థానాలకు వెళ్లడం ద్వారా వారి కుటుంబం, సమాజం అభివృద్ధి చెందడానికి జగన్ బాటలు వేస్తున్నారని, పిల్లలను డబ్బుల కోసం నిరుపేదలు పనులలో పెట్టేయకుండా అమ్మఒడి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ ప్రతి పేదవాడు చదువుకొనేలా జగన్ కృషి చేస్తున్నారు అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాలు గమనించి పిల్లలను చదివించుకోవాలని, జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పం నెరవేరేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాపవరపు వెంకట రమణ, ఎంపీటీసీ చెరుకూరి జయరాజు, మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు,పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాసు, కోరాడ సుబ్బారావు, తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులా అధ్యాపకురాలికి డాక్టరేట్



గుంటూరు. జూన్ 27 ((ప్రజాపాలన ప్రతినిధి): గుంటూరు, పలకలూరు రోడ్ లోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కొండా శివ వెంకట రమణ కు ఆచార్య నాగార్జున విశ్వావిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. ఆచార్య భట్టు నాగరాజు పరిశోధనా పర్యవేక్షణలో "ఎంప్లాయి మోరేల్ ఇన్ లైఫ్ ఇన్సూరెన్స్ సెక్టార్ - ఎ కంపేరటివ్ స్టడీ ఆన్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీస్ ఇన్ ఆంధ్రప్రదేశ్ " అనే అంశం పై ఆమె సమర్పించిన పరిశోధన గ్రంధానికి డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమతి శివ వెంకట రమణ కు ఎంబీఏ విభాగదిపతి డాక్టర్ ఈ. వేణు మాధవి, విజ్ఞాన్ యాజమాన్యం అభినందనలు తెలియజేసారు.

## పల్నాడు జిల్లాలో విద్యను వ్యాపారం చేసి

# ప్రైవేటు స్కూల్స్ ఫీజుల పేరుతో దోపిడీ

### పల్నాడు జిల్లాలో జీవో నెంబర్ 53,54 అమలు కావడం లేదు

### అమలు కానీ ప్రభుత్వ ఉత్తర్వులు... విద్యాశాఖ వైఫల్యం

### ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టండి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): మెజిస్టేరియల్ పవర్ ఉపయోగించండి.రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక జీవోలు తీసుకొచ్చారు. కానీ వాటిని అధికారులు అమలు చేయట్లేదు.దేవుడు వరమిచ్చినా... పూజారి కనికరించలేదంట అన్న చందంగా ఉంది ప్రభుత్వ జీవోల అమలు తీరు. పేద, మధ్య తరగతి వర్గాలు దోపిడీకి గురయ్యే అంశాలు రెండే రెండు. ఒకటి విద్యా, రెండోది వైద్యం. ఈ దోపిడీ నుంచి కొంత ఊరట కలిగించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక జీవోలు తీసుకొచ్చారు. కానీ వాటిని అధికారులు అమలు చేయట్లేదు.పల్నాడు జిల్లాలో విద్యను వ్యాపారం చేసి ప్రైవేటు స్కూల్స్ ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారు. లిక్కర్ మాఫియా, డ్రగ్స్ మాఫియాలను తలదన్నే విధంగా ఎడ్యుకేషన్ మాఫియా తయారైంది. రూ.10లక్షలు పెట్టుబడి పెట్టడం, అద్దె గృహాల్లో తరగతులు నిర్వహించటం, అనతి కాలంలో సొంత బిల్డింగ్ లు నిర్మించటం, కోట్ల రూపాయలు సంపాదించడం, ఇది ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్. పల్నాడు జిల్లాలో అనుమతి ఉన్న, లేని ప్రైవేట్ స్కూల్స్ దాదాపు 1100 వరకు ఉన్నాయి. నరసరావుపేటలో ఈ ఎడ్యుకేషన్ మాఫియా విచ్చలవిడిగా తన దందా నిర్వహిస్తుంది. అనేక స్కూళ్లలో ఒకటవ తరగతి నుంచి రూ.20,000లకు పైగా వసూళు చేస్తున్నారు. పదో తరగతి కి రూ.50,000లకు పైగా వసూళు చేస్తున్నారు. ఆయా స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా రూ.6,000ల నుంచి రూ. 12 వేల వరకు జీతాలుగా ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియట్ కాలేజీల పరిస్థితి మరి దారుణంగా ఉంది. ఐఐటి, జె ఈ ఈ మెయిన్స్, నీట్ వంటి కోర్సుల పేరుతో లక్షల్లో వసూలు చేస్తున్నారు. నిరోధించాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు చోద్యం చూస్తుంది.

**అమలు కానీ ప్రభుత్వ ఉత్తర్వులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల గురించి జీవో నెంబర్ 53,54 లను తీసుకొచ్చింది. ఈ జీవో ల ప్రకారం రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిటీ నిర్ధారించిన ఫీజులను మాత్రమే ప్రవేట్ విద్యాసంస్థల సేకరించాలి. ఈ ఫీజులు గ్రామీణ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థల పరిధిల్లో ఈ విధంగా ఉన్నాయి .

గ్రామాల్లో- 1నుంచి 5వ తరగతి వరకు -రూ.10,000లు

6నుంచి 10వ తరగతి వరకు రూ.12,000లు

మునిసిపాలిటీలలో- 1నుంచి 5వ తరగతి వరకు రూ.11,000లు

6నుంచి 10వ తరగతి వరకు - రూ.15,000లు

కార్పొరేషన్లలో- 1నుంచి 5వ తరగతి వరకు రూ.12,000లు

6నుంచి 10వ తరగతి వరకు రూ.18,000ల లోపు మాత్రమే ఫీజులు వసూలు చేయాల్సింది. కానీ ఈ నిబంధన ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో అమలు కావడం లేదు.

**ఇంటర్మీడియట్ కాలేజీల్లో**

ఇంటర్మీడియట్లో గ్రామాల్లో పరిధిలో కో ఎడ్యుకేషన్లో ఎం పి సి, బై పి సి గ్రూపులకు రూ. 15,000లు లోపు సి ఈ సి, హెచ్ ఈ సి, ఇతర గ్రూపులకు రూ. 12,000లు లోపు ఫీజులు వసూలు చేయాల్సి ఉంది. అదేవిధంగా మున్సిపాలిటీల్లో ఎం పి సి, బై పి సి గ్రూపులకు రూ. 17,000లు లోపు సి ఈ సి, హెచ్ ఈ సి, ఇతర గ్రూపులకు రూ. 15,000లు లోపు ఫీజులు వసూళ్లు చేయాల్సి ఉంది. అలాగే కార్పొరేషన్ లలో

ఎం పి సి, బై పి సి గ్రూపులకు రూ. 20,000లు లోపు సి ఈ సి, హెచ్ ఈ సి, ఇతర గ్రూపులకు రూ. 18,000లు లోపు ఫీజులు వసూలు చేయాల్సి ఉంది. అలాగే

హాస్టళ్లకు సంబంధించి రూ. గ్రామాల్లో రూ. 18,000లు, మున్సిపాలిటీలో రూ.20,000లు, కార్పొరేషన్లలో రూ.24,000లు ఇంటర్మీడియట్ కళాశాలలో వసూలు చేయాల్సి ఉంది. జీవో 53, 54 ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాలతో కూడిన బోర్డులను ప్రతి స్కూల్లో ప్రదర్శించాల్సి ఉంది. కానీ ఎక్కడ అటువంటి బోర్డులు కనిపించవు.

**అమలు కానీ 25శాతం ఉచిత విద్య**

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలకు అనుమతి తీసుకునే ముందు తమ స్కూలు మొత్తం విద్యార్థుల సంఖ్యలో 25శాతం విద్యార్థులకు ఉచిత విద్యను కల్పిస్తామని అనుమతులు తీసుకుంటారు. కానీ ఈ నిబంధన ఎక్కడ అమలు చేయట్లేదు. ఇటీవల కాలంలో ది ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవేటు స్కూల్స్ లో 25శాతం ఉచిత విద్య అమలు కావట్లేదని హైకోర్టును ఆశ్రయించారు. దాంతో స్పందించిన కోర్టు 25శాతం అమలు చేయకపోతే పాఠశాల యాజమాన్యం జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ నిబంధనను అమలు చేయించాలని రాష్ట్ర పాఠశాల విద్య నియంత్రణ,పర్యవేక్షణ కమిటీకి సిఫార్సు చేసింది. అయినా రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు చలనం లేదు. దీనిపై విద్యాశాఖ చేసిన ప్రచారం తక్కువ. ఫేస్ 1,2,3 అంటూ మూడు దశల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. తద్వారా ఆయా పాఠశాలల్లో విద్యార్థులను చేర్చాల్సి ఉంది.

**విద్యాశాఖ వైఫల్యం**

అధిక ఫీజులను వసూళ్లను నిరోధించాల్సిన జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారి వివాదాల్లో ఇరుక్కున్నారు. జిల్లా విద్యాశాఖ భవనం నిర్మాణంలో ప్రభుత్వం కేటాయించిన నిధులు చాలవంటు ప్రైవేటు విద్యాసంస్థల నుంచి డొనేషన్లు వసూలు చేసి భవన నిర్మాణం చేపట్టారని విమర్శలు వెళువెత్తాయి. అందులో నిజం లేకపోతే భవన నిర్మాణం ఎలా పూర్తవుతుంది, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై ఎందుకు దాడులు నిర్వహించటలేదు అనే సందేహాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పారదర్శకతను ప్రదర్శించి, మెజిస్టేరియల్ పవర్స్ ను వినియోగించి ప్రైవేటు విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రజా సంఘాలు, స్థానికులు కోరుతున్నారు.

## పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు




ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా వైస్ చైర్మన్ మరియు విజయవాడ సెంట్రల్ ఏం ఎల్ ఏ మల్లాది విష్ణువర్ధన్ ఆదేశాలతో కండ్రిక కాలనీలోని బివి సుబ్బారెడ్డి ఎలిమెంటరీ స్కూల్ నందు జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న లిమన 64 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత చంద్రబాబు ప్రభుత్వంలో తమ పార్టీకి కొమ్ముకాసిన ప్రైవేట్ సంస్థలకు విద్య ను ధారా దత్తం చేయడంతో పాటు- వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత పాలకులకు చెంపపెట్టుగా లిమన జగనన్న ప్రభుత్వంలోలి విద్యా విధానంలో నూతన సంస్కరణలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు లిమధ్యాహ్నం భోజనం పథకంలి తో పాటు విద్యార్థుల చదువుకు అవసరమైన మెటీరియల్స్ ను లిజగనన్న విద్యా కానుకలి ద్వారా అందించడం, లినాడు-నేడు పథకంలి ద్వారా విద్యార్థులకు అన్ని హంగులు ఏర్పాటు చేయడంతో పాటు లిఅమ్మ ఒడి పథకంలి ద్వారా 46 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 60 వేల కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని అలాగే వైద్య రంగాన్ని కూడా నిరుపేదలకు అతి చేరువుగా ఎన్నో వందల సంఖ్యలో వ్యాధుల్ని లిఆరోగ్యశ్రీ పథకంలి ద్వారా ఉచితంగా నయం చేయించడం మన జగనన్న ప్రభుత్వానికే చెల్లుబాటని మీ అందరి సహకారంతో మళ్ళీ ఇలాంటి ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలని తెలియజేస్తూ... నిత్యం ప్రజల మధ్య ఉంటూ - ప్రజా సమస్యలే పరిష్కార మార్గంగా పనిచేస్తున్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే మల్లాది విష్ణు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు నాయక్ స్కూల్ హెచ్ఎం హనుమంతరావు వైఎస్ఆర్ సిపి యువజన విభాగం నాయకులు) కిలాని పవన్ కళ్యాణ్ సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రెటరీ గంటయ్య మహిళా పోలీస్ జాస్పర్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ %ని% పూర్ణిమ మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుందేరులో అక్రమ నిర్మాణాలపై స్పందనలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి ఫిర్యాదు

### జులై 3లోపు నివేదిక ఇవ్వాలని పిఆర్ అధికారులకు జెసి ఆదేశం



చీరాల, జూన్ 27, ప్రజాపాలన : చీరాల కుందేరులో అక్రమనిర్మాణాలపై స్పందన కార్యక్రమం లో, సంయుక్త కలెక్టర్ శ్రీధర్ కు మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిధులు మంజూరు కాకుండా, ఎలా నిర్మాణాలు చేస్తున్నారో విచారించాలని, మురుగునీటి పారుదల వనరులను ఆక్రమిం చడం ద్వారా, భవిష్యత్తులో వరద ప్రమాదం ఉంటుంద ని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు ను పరిశీలించిన జేసి శ్రీధర్, వెంటనే స్పందించి, డ్రైనేజీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను పిలిచి విచారిం చారు. నిధులు ఎవరు మంజూ రు చేశారో, అనుమతులు ఎవరు ఇచ్చారో, నీటిపారుదల వనరులలో నిర్మాణాలు ఎలా చేస్తున్నారనే, పూర్తి వివరాలతో జులై 3లోపు నివేదిక ఇవ్వా లని, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

## 3న సాయిబాబా మందిరంలో అన్నదానం

గుడివాడ : జూలై 3న రూరల్ మండలంలోని బిళ్ళపాడు గ్రామంలో శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో భారీ అన్న సమారధన నిర్వహిస్తున్నట్లు సాయి సేవ సంస్థ సభ్యులు శేఖర్‌బాబు సోదరులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిసేవ సంస్థ అధ్వర్యంలో జూలై 3న గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా విగ్రహాంకు విషేషపూజలు నిర్వహించి క్షీరాభిషేకం చేయడం జరుగుతందన్నారు. అన్నతరం అన్న దానం నిర్వహిస్తునట్లు తెలిపారు.

## వార్డు సచివాలయం ఉద్యోగులకు టైమింగ్‌ను అములు చేయాలని వినతి



గుడివాడ : వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు సమస్యలైన ఉదయం 10 నుండి సాయంత్రం 5.30॥ల అములు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన సలహాదారుడు ధనుంజయరెడ్డికి విజయవాడలో గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాంయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యం విన్నతి పత్రాని అందజేసినట్లు అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందంగా వారు మాట్లాడుతూ వార్డ్ సచివాలయం ఇవ్వాల్సిన సర్వీసెస్( బర్త్, డెత్, మెరేజ్, ట్రేడ్స్,ఫుడ్ ఇన్స్పెక్షన్, పోళ్లూషన్ కంట్రోల్, ఎన్ఓసి) వివిధ రకాలసర్టిఫికేట్ సర్వీస్‌లు టైమింగ్‌లో ప్రజలకు అందుబాటులో అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులుగా ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు సస్పెన్స్ బేషరతుగా ఎత్తివేయాలని కోరారు. రిపోర్టింగ్ ఆఫీసర్‌గా సానిటరీ ఇన్స్పెక్టర్ కాకుండా ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులును ఏర్పాటు చేయాలని, అన్ని సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన పధాన సలహలదారుడు ధనుంజయరెడ్డి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థ ను మరింత మెరుగు పరిచి ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బత్తుల అంకమ్మరావు, అదనపు జనరల్ సెక్రెటరీ డా.బి.ఆర్.కిషోర్, ఎన్విరాన్మెంట్ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ హరీష్, రాష్ట్ర ట్రెజరర్ డా.టి.మధుబాబు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బ్రండారు శ్రీనివాసరావు, అజిత్ బుల్లయ్య, వివిధ జిల్లాల ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ



భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను. ఇది మనందరం విద్యాలయాల్లో చదువుకునే రోజుల్లో చేసిన ప్రతిజ్ఞ. ఈ ప్రతిజ్ఞను తెలంగాణకు చెందిన శ్రీ పైడిమర్రి వెంకట సుబ్బారావుగారు రచించారు. ఈపేరు చాలామందికి తెలియకపోవచ్చు. ఐనా అందరం గౌరవించవలసిన మహనీయులు పైడిమర్రి గారు. నా ప్రతిజ్ఞకు నేను కట్టుబడి ఉన్నాను. భిన్నమతాల విభిన్నసంస్కృతుల భిన్నభాషల విభిన్నప్రాంతాల భారతీయులందరినీ నా సహోదరులుగా భావిస్తున్నాను. ఎందుకంటే అనాదిగా భిన్నత్వంలో ఏకత్వానికి నాదేశం నిలువెత్తు నిదర్శనం. కానీ, వలస వచ్చిన ఆర్యబ్రాహ్మణ సంస్కృతి నాదేశాన్ని విచ్ఛిన్నం చేసింది, నేటికీ చేస్తుంది. ఎదిరించే గొంతులను నులిమేస్తుంది. నాటి సాంఖ్య చార్వాక లోకాయత బుద్ధుని నుంచి, నిన్నటి పూలే పెరియార్ అంబేడ్కర్ వరకూ నేటి గౌరీ లంకేష్, తులసీచందుల వరకూ అందరి గొంతూ నులిమేస్తుంది బ్రాహ్మణవాదం. నేటి మనదేశపు ధర్మశాస్త్రమైన రాజ్యాంగానికి వ్యతిరేకంగాలౌకికతత్వానికి వ్యతిరేకంగా, పనిచేస్తూ దేశద్రోహం చేస్తున్నది. రాజ్యాంగాన్ని కాపాడవలసిన రాజ్యం, రాజ్యాంగేతర శక్తులకు వత్తాసుపలుకుతూ బాసటగానిలుస్తూ లౌకికవాద స్ఫూర్తికి భంగం కలిగిస్తుంది. సుహృద్భావం పెంపొందించాల్సింది పోయి పరస్పర ద్వేషాన్ని రగిలిస్తుంది, ఆధిపత్యం కోసం. సమాజానికి శాస్త్రీయ విజ్ఞానం పెంచాల్సిందిపోయి మూఢనమ్మకాలను నూరిపోస్తుంది, కేవలం రాజకీయ లబ్ధి కోసం. ప్రాథమిక హక్కైన భావప్రకటనా స్వేచ్ఛకు బంధాలేస్తుంది. ఈవిధానాలే కొనసాగినట్లైతే, కొనసాగించనిచ్చినట్లైతే మేధావులు మౌనంవహించినట్లైతే యువత గొంతెత్తకున్నట్లైతే మతోన్మాద పార్టీలు బలంపెంచుకుని రాజ్యాంగాన్ని సైతం మార్చాలనే దాష్టీకానికి ఒడిగడతాయి. సశాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని అందించకుండా, సమాజం మొత్తాన్ని మతం మత్తులో ముంచి, దేశాన్ని చీకటి యుగాలకు నడిపించగలవు. అధికారం కోసమో అవసరం కోసమో, లౌకికవాద పార్టీలు మతవాదుల పంచన చేరితే, అంగీలో దాచుకున్న అగ్గినిప్పు చందంగా చేరదీసిన వారికే చితినిపేర్చి కాల్చేస్తుంది. అప్రమత్తంగా ఉండండి. ఈ నాదేశం మనదేశం మన భారతదేశం, కులాతీత మతాతీత లౌకికరాజ్యం, కాదు కాకూడదు ఇది కేవలం మతప్రాతిపదిక రాజ్యంగా ఉండాలనుకునే మైనారిటీ మతోన్మాదులకు, మతతీవ్రవాదులకు మాదేశంలో స్థానం లేదు. రాజ్యాంగ విధులకు రాజ్యం తిలోదకాలిస్తున్నప్పుడు, విద్వేషాలకు రాజ్యమే ఆజ్యం పోస్తున్న పెట్టుడు, మానవీయతను మంటకలుపు తున్నప్పుడు, కడకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను పాతరేస్తున్నప్పుడైనా సభ్యసమాజమంతా కలిసి నివేదించాలి, తెలుగు రాష్ట్రాల్లో ఆపరిస్థి ఇప్పుడు తుసీచందు రూపంలో వచ్చింది. ఒకరికి ఒకరై అందరమొకటై తులసీచందును సపోర్ట్ చేద్దాం, మరో గౌరీలంకేష్ లా కాకుండా కాపాడుకుందాం.

# రహదారి సమస్యపై ధర్నా



నరసాపురం, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో రెండు ప్రధాన పాఠశాలలకు వెళ్లే రహదారి అధ్వాన్నస్థితికి చేరుకున్నా అటు అధికారులు, ఇటు పాఠశాల యాజమాన్యాలు పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు. స్థానిక 15వవార్డు పీచుపాలెంలోని కార్తికేయనగర్ లో ఉన్న ఆదిత్య, చైతన్య ప్రైవేటు విద్యాసంస్థలకు వెళ్లే రహదారి చాలా కాలంగా అధ్వానస్థితికి చేరుకుని వర్షాకాలంలో పాఠశాలలకు వచ్చే విద్యార్థులు వారి తల్లిదండ్రుల వాహనాలు జారిపడి తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై అధికారులకు, స్కూలు యాజమాన్యాలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం పాఠశాల బస్సులను ఆపివేసి రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బొమ్మిడి సూర్యకుమారి, బొమ్మిడి కృష్ణమూర్తి, తెదేపా నాయకుడు పెంద్ర శ్రీనివాసుతోపాటు పలువురు స్థానికులు అక్కడికి చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వర రావుతో వారు మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లే రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంతో తమ పిల్లలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, పాఠశాలల యాజమాన్యం పట్టించుకోకపోవడంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ కె. వెంకటేశ్వరరావు విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చించి త్వరలోనే రహదారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నాను విరమించుకున్నారు.

# వైయస్ జగన్ సంక్షేమ పథకాలతో కుటుంబాలలో సంతోషం: ఎమ్మెల్యేమొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారంశాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను ప్రజలకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో నిరుపేదల కుటుంబాలలో సంతోషా న్ని నింపుతున్నారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వ వైభవం తీ సుకురావటమే కాకుండా ఆ పథకంలో చేర్చి మెరుగైన ఉచిత వైద్యం అందిస్తున్నారని గుర్తు చేశారు. ము ఖ్యంగా కరోనాను సైతం ఆరోగ్యశ్రీ తో చేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొని యాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సచివా లయ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకువచ్చా రని, ప్రత్యేకంగా సచివాలయ ఉద్యోగులను ఏర్పాటు చేసి మండల కార్యాలయాల్లో అందుబాటులో ఉండే సేవలను సైతం ఆయా గ్రామాల సచివాలయాలకు అ నుసంధానం చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను చెరువ చేశారన్నారు. ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అండగా ఉం డి ఆశీర్వదించాలని కోరారుఈ కార్యక్రమంలో ఎంపీ పీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, వైస్ ఎంపిపి ఆదాం, గ్రామ పార్టీ కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, ఉ ద్దండు రెడ్డి, గొట్టుముక్కల రెడ్డి తదితరులు పాల్గొ న్నారు

# కుంపట్లో కుమ్ములాటలు...



కావలి జూన్ 27 (ప్రజాపాలన). కావలి పట్టణ ప్రాంత శివారులో ఉన్నా వెంగాయాగారిపాలెం లో (టీడీపీ) కుంపట్లో కుమ్ములాటలు చోటు చేసుకుంది. వివరాలు లోకి వెళ్తే ఒకే పార్టీకి చెందిన (టీడీపి )వర్గీయులు మధ్య కత్తులతో ఒకరి పై ఒకరు దాడులకు పాల్పడ్డారు. మద్యం బెల్ట్ షాప్ దగ్గర వివాదం నెలకొంది..ఒకే టీడీపీ పార్టీ కి చెందిన కుటుంబాలకు మధ్య వివాదం నెలకొంది. ఇక్కడ టీడీపీ నాయకులు వచ్చి ఒకరికి సపోర్ట్ చేసిన వైనం.. టీడీపీ లోనే మరో వర్గం అని రాజకీయం పులుముకుంది. కానీ ఇక్కడ వైసీపీ నాయకులు అని టీడీపీ ఇంఛార్జి మీడియాతో మాట్లాడం విడ్డురంగా ఉన్నట్లు కొందరు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాలేపాటి సుబ్బన్న పార్టీ అఫిస్ గడప తొక్కితేనే టిడిపి అయినట్లు..భావిస్తున్నా టీడీపీ ఇంఛార్జి ? వారి వద్దకు రాకపోతే? వారు ఎవరైనా సరే వైసిపి వారే . అనే ముద్ర వేస్తున్నారు ..? ఇలాంటి మాటలు టిడిపి ఇంఛార్జి సుబ్బన్నకే చెల్లుతుందని పుర ప్రజలు వినికిడి. రెండు కుటుంబాలు మధ్య ఉన్నా వైరాన్ని టీడీపీ నాయకుడు రాజకీయం చేయడం, పట్టణ టిడిపి సానుభూతి పరులు అనుకోవడం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. ఇలా రాజకీయాలు చేయడం టిడిపి కి అలవాటే అని పుర ప్రజలులో గుసగుసలు వినిపిస్తున్నాయి. టిడిపి ఇంచార్జి సుబ్బా నాయుడు మీడియా తో మాట్లాడుతూ వైసీపీ గుండాలు అరాచకాలు వారికి త్వరలో బుద్ధి చెప్తామని వివరించారు. ఒకే టీడీపీ పార్టీ వారు కత్తులు దూసుకుంటే వైసిపి పై ఆరోపణలు చేయడం ఏమిటని..కొందరు నాయకులు కు అర్థం కాని పరిస్థితి.. ఏమి చెయ్యాలని ఈ ఆరోపణలు అని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు దేనికి దారి తీస్తుందో వేచి చూద్దాం.

# కూరగాయల మార్కెట్ లో కార్మిక కర్షకులతో "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమం

**భవిష్యత్తుకు గ్యారెంటీ"పై భరోసానిస్తూ సాగుతున్న "మార్నింగ్ టీ విత్ నల్లపాటి"**




పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ"పై భరోసానిస్తూ సాగుతున్న "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమం 6వ రోజు పట్టణంలోని మల్లమ్మ సెంటర్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ మంగళవారం ఉదయం 6 గంటల నుండి కూరగాయల మార్కెట్ లో పర్యటించి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, తెలుగుదేశంపార్టీ ద్వారా జరిగే మేలును తెలిపే ప్రత్యేకమైన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి ప్రజల్లో అవగాహన పెంచారు.. మార్కెట్ లోని దుకాణదారులు, రైతులు, ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి దుకాణదారుని వద్దకు స్వయంగా వెళ్లి వారి వృత్తిని గౌరవిస్తూ వారితో కలిసి అమ్మకాలు చేసారు. ప్రతిఒక్కరికీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను చేరువ చేసే విధంగా ఆటో సోదరులతో కలిసి ఆటో నడుపుతూ, హెూటల్ వ్యాపారస్తులకు వంటలో సహాయం చేస్తూ, కూరగాయల వ్యాపారస్తులతో కలిసి కూరగాయలు అమ్ముతూ ఎంతో కలివిడిగా ప్రజలతో మమేకమయ్యారు. ఈ వినూత్న కార్యక్రమానికి మార్కెట్ లోని అన్ని వర్గాల ప్రజల నుండి విశేషమైన స్పందన లభించింది. నల్లపాటి రాము చేపట్టిన ఈ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేయడమే కాకుండా ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచుతుందని పార్టీ కార్యకర్తలు, శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు, నల్లపాటి రాము అభిమానులు, శ్రేయోభిలాషులతో పాటు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి లీగల్ సెల్




పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 27 (ప్రజా పాలన ప్రతినిధి )పల్నాడు జిల్లా వైఎన్ఆర్సిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం అనే పథకం ద్వారా ప్రతి జూనియర్ న్యాయవాదికి ప్రతినెల లిఐదువేల రూపాయలులి స్టైఫండ్ ఇవ్వటంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు లా నేస్తం పథకం కింద జూనియర్ న్యాయవాదుల యొక్క అకౌంట్లోకి స్టైఫండ్ విడుదల చేసిన సందర్భంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలోని లీగల్ సెల్ న్యాయవాదులు ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఏపీపీ కాకుమాను బాల హనుమంత రెడ్డి , పల్నాడు జిల్లా వైఎస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు ఆరేకూటి శ్రీనివాస్ రెడ్డి , నరసరావుపేట వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు మరియు ఏజీపీ గాలి జై ప్రకాష్ , ఏపీపీ బుచ్చి దంతా చారి , వై.సీతారామ రెడ్డి , ఆర్.శ్రీనివాసరావు , సింగం చంద్రశేఖర్ , ఎం.రాజా , మల్లెల అశోక్ , ఎస్వీ రమణారెడ్డి , కళ్ళం శ్రీనివాస్ రెడ్డి , షరీఫ్ గారు, రాజేష్ , గంట రాజేష్ , అచ్చి ఏడుకొండలు , ప్రశాంత్ , ముల్లా , మరియు తదితర న్యాయవాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేజీహెచ్ లో సోలార్ పవర్ ప్లాంట్.

**జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని చేతుల మీదుగా ఎం.ఓ.యు.**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 27 : సి.ఎస్.ఆర్ కింద కింగ్ జార్జ్ హాస్పిటల్ ( కేజీహెచ్ ) లో 50 లక్షల విలువైన సోలార్ పవర్ ఏర్పాటు నిమిత్తం ఎంవోయూ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో జరిగింది . మంగళవారం ఉదయం గాజువాక మండలం, కణితి యుపిహెచ్సి ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంవోయూ కార్యక్రమం జరిగింది. కింగ్ జార్జ్ హాస్పిటల్ , ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ తో కెజిహెచ్లోని సిఎస్ఆర్ బ్లాక్ రూఫ్ టాప్లో సౌర విద్యుత్ను ఇన్స్టాలేషన్ చేయడానికి ఎంఒయుపై సంతకం జరిగింది. ఎంఓయూపై ఎ ఎమ్ ఎన్ ఎస్ వైజాగ్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రవీంద్రనాథ్ మరియు కె జి హెచ్ సూపరింటెండెంట్ పి. శివానంద మంత్రి విడదల రజిని సమక్షంలో సంతకాలు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కింద వైజాగ్ అసెట్కు చెందిన ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ చేపట్టిన ఈ సోలార్ పవర్ ఇన్స్టాలేషన్ ద్వారా కేజీహెచ్ లో విద్యుత్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డి ఎస్.వర్మ,ఎ ఎమ్ ఎన్ ఎస్ ఇండియా లిమిటెడ్ హెడ్-హెచ్ %ఱ%అడ్మిన్, వైజాగ్ అసెట్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సమన్వయ కమిటీ సమావేశం



నరసాపురం, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షత ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన నియోజవర్గంలోని పలు సమస్యలతో పాటు వచ్చే నెలలో తెదేపా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరగనున్న బస్సు యాత్రపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు గుబ్బల నాగరాజు, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమా మహేశ్వరరావు, డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పాలూరి బాబ్జి, అధికారి అనంత రామారావు, జోగి పండు, కొల్లు పెద్దిరాజు, నడింపల్లి సూర్యనారాయణ, తిరుమాని శశిదేవి, శీలం హరికృష్ణ, కుమారబాబు, సత్తెనపల్లి సర్వేశ్వరరావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, శంకర వెంకటేశ్వర్లు, పొన్నాల నాగబాబు, కోరాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ



నందిగామ జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధిస్థానిక సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావే శంలో డివి కృష్ణ మాట్లాడుతూవ్యవసాయం గిట్టుబా టుగాక కౌలు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని పే ర్కొన్నారు కౌలు రైతులు అప్పులపాలై ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని పలువురు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కార్డు లు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని రైతు సంఘా లు కౌలు రైతు సంఘాలు పోరాడుతున్న ప్రభుత్వము కార్డులు ఇవ్వకుండా అనేక సాకులు చూపుతోందని విమర్శించారు. భూయజమాని సంతకం లేకుండా క్షేత్రస్థాయిలో భూమి సాగు చేసుకుంటున్నా కౌలు రై తులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు నిరసనగా ఈ నెల 30న నందిగామ గాంధీ సెంటర్లో జరిగే ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కటార్ గోపాల్ సి పిఎం నాయకులు కాసిం కర్రి వెంకటేశ్వరావు గోపి నా యక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప కులపతిని సత్కరించిన బి. సి.సంఘం.



మచిలీపట్నం జూన్ 27: ప్రజాపాలన : మంగళవారం స్థానిక కృష్ణా యూనివర్సిటీలో ఉపకులపతి కే.రామ మోహన రావు ని బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బీ.సీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేకుబోయిన మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీ పరిధిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సకాలంలో మార్క్ లిస్టులు అందజేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. దీనిపై ఉపకులపతి కే. రామమోహన రావు సానుకూలంగా స్పందించి తక్షణమే డిగ్రీ విద్యార్థులకు త్వరితగతిన మార్క్ లిస్ట్ లు అందే విధంగా చర్యలు తీసుకొన్నందుకు ఆయనకు బీ.సీ సంఘం తరఫున కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలిపినట్లుగా సుబ్రమణ్యం అన్నారు. అనంతరం ఆయనను పుష్పగుచ్చం, దుశాలువాతో ఘనంగా సత్కరించినట్లుగా శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సి పట్టణ అధ్యక్షులు తోట బాబు, విశ్వ నాథ పల్లి సుబ్రహ్మణ్యం, పుట్టి రాజశేఖర్,చేబోయిన కోటేశ్వరరావు, ఎం.పవన్ కుమార్,సి. హెచ్. రాము, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్న హెూతూరు హాస్టల్‌కు దగ్గరలో ఉండే హాస్టల్ వార్డన్ నియమించాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డీ స్ ఫ్, పీ డీ స్ ఓ విద్యార్థి సంఘాలు అధ్వర్యంలో స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సార్ గారికి వినత పత్రం డీ స్ ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనాపురం ఉదయ్ పీ డీ స్ ఓ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమాల ప్రకారం ఒక హాస్టల్ కు ఇంచార్జ్ వార్డెన్ గా విధులు నిర్వహించేటప్పుడు కనీసం 30 కిలోమీటర్లు లోపలే ఉండాలి ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కి ఆదోని నుండి చిన్న హెూతూర్ కి 32 కిలోమీటర్ల వరకు దూరం ఉంది కనీసం ప్రభుత్వ నిబంధనల ను పట్టించుకోకుండాగా ఇన్చార్జి ఇంచార్జీ వార్డెన్ ను నియమించడం ఎంతవరకు కరెక్ట్ చిన్నహెూతురు హాస్టల్ కు దగ్గరలో ఆలూరు నియోజకవర్గంలో బీసీ యస్సీ హాస్టల్ ఉన్నాయి వాళ్ల అందరిని పక్కనపెట్టి ఆదోనిలో ఉన్నటువంటి వాళ్లకు ఇన్చార్జి ఇవ్వడం ఎంత వరుకు కరెక్ట్ అక్కడ విద్యార్థులకు ఆరోగ్యం బాగా లేకపోయినా లేదా మేనో ప్రకారం అన్నం పెట్టకపోయినా విద్యార్థులకు ఏ కష్టం వచిన్న ఏ వారు పరిష్కరిస్తారు ఇంచార్జ్ వార్డెన్ గా ఉన్న సార్ లేదా ఇంచార్జీ ను నియమించిన జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి మేడం లేదా ఆదోని డివిజన్ ఏ సీ బీ ఎవరు బాధ్యత వహిస్తారు అని సభ్ కలెక్టర్ సార్ కి వివరించడం జరిగింది సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ పిడిఎస్ఓ నాయకులు గౌతమ్ హరి సురేష్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జోన్ 27 ప్రజా పాలన ప్రతినిధి:ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న “జగనన్న సురక్ష” కార్యక్రమము పెనుగంచిప్రోలు సచివాలయం1 పరిధిలో స్థానిక శా ససనసభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సూచనలతో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి కార్యక్ర మం ప్రారంభించారుఈ కార్యక్రమంలో మండల తా సిల్దార్ శ్రీమతి లక్ష్మీ కళ్యాణి మండల అభివృద్ధి అ ధికారి ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్ విఆర్వో లు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు జగనన్న సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గర్వంచే మహెూన్నత వ్యక్తి రంగా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మం డపం నందు నియోజకవర్గ వంగవీటి మోహన్ రంగ అభిమానులతో రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగ ఒక వర్గానికి ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజ లందరూ ఆరాధ్య దైవంగా భావించే గొప్ప వ్యక్తి అని అన్నారు.తెలుగు జాతి గర్వించే నేతగా ఉమ్మడి రా ష్ట్రాల చరిత్రలో ఆయన నిలిచిపోయారని తెలిపారు. అనేకమంది బడుగు బలహీన వర్గాల వారికి ఇల్లు, ఇ ళ్ల స్థలాలు,ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నిరుపేదలకు అండగా ఉన్నారని వారు ఎదుగుదలను చూసి ఓర్వ లేని టిడిపి పాలకులు ఆయనను ఎన్నో వేధింపులకు గురి చేశారని,ఎప్పటికప్పుడు జైలుకు తీసుకువెళ్లి తీ వ్రంగా హింసించేవారని అన్నారు.ఆయనను అభిమా నించే వారు నేటికీ అభిమానుల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోయారని అన్నారు.అనంతరం వంగవీటి రంగా జయంతి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ,శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి అధ్యక్షులు యలమంచి రాజేంద్ర,గోపాలకృష్ణ సహకార బ్యాంక్ ప్రెసిడెంట్ కోలపల్లి బుల్లిబాబు,రంగిశెట్టి ముత్తయ్య తదితర నియోజకవర్గ వంగవీటి రంగాఅభిమా నులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఏ.పి.ఎస్. ఆర్.టి.సి.ని నిలబెడతాం..!

### ప్రయాణికుల సంక్షేమమే ఏపీఎస్ఆర్టీసీ లక్ష్యం..

### భద్రత , భరోసా, సుఖమయ ప్రయాణానికి ఏపీఎస్ఆర్టీసీ నే మార్గం..

### కృష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారి. ఏ.వాణిశ్రీ..



మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: ఏ.పి.ఎస్.ఆర్. టి.సి. ని ప్రగతిపథంలో అగ్రభాగాన నిలబెడతామని కృష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారిగా నూతనంగా బాధ్యతలను చేపట్టిన ఏ. వాణిశ్రీ అన్నారు. మంగళవారం ఆర్.టి.సి. బస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాణిశ్రీ మాట్లాడుతూ కృష్ణా జిల్లా పరిధిలో గల 5 డిపోల నుండి మొత్తం 427 బస్ లను నడుపుతున్నట్లు తెలిపారు.ఇందులో 68 బస్ లు సుదూర ప్రాంతాలకు నడుపుతున్నట్లు తెలిపారు. ఇంద్ర, ఏ.సి. గరుడ, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్ వంటి ప్రత్యేక బస్ లు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని రకాల బస్ లు నడుపుతున్నట్టు తెలిపారు. రోజుకు 1.40 లక్షల కిలోమీటర్లు బస్ లను నడుపుతూ 0.91 లక్షల ప్రయాణీకులను చేరవేస్తూ 54.62 లక్షల ఆదాయం ఆర్జిస్తున్నామన్నారు. వాణిజ్య రాబడి కోసం బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలను మరియు వాణిజ్య సముదాయాలను అద్దె కి ఇస్తూ నెలకు రమా రమి 10.01 లక్షల ఆదాయం పొందుతున్నాము అన్నారు. అదే విధంగా ప్రకటనల ఆధారంగా నెలకు 5.14 లక్షల రాబడి సాదిస్తున్నామని అన్నారు.అదే విధంగా ఖాళీ స్థలాల్లో లీజు దారులు అనుమతింపబడిన వ్యాపారం అనగా సూపర్ మార్కెట్, షాపింగ్ మాల్స్, హెూటల్స్ వంటివి నడుపుకోవచ్చని అన్నారు. బస్ పాస్ సౌకర్యం: విద్యార్థుల ప్రయాణ కష్టాలకు జగనన్న ప్రభుత్వం చెక్ పెట్టిందని, పాఠశాలల్లో చదివే 12 సంవత్సరాల లోపు బాలురకు, 18 సంవత్సరాల లోపు బాలికలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పాఠశాల లు , కళాశాలల నుండి తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గమ్యానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల వద్దకే ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఉచితపాసులు, రాయితీ పాసులు అందించాలని లక్ష్యంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే పత్రికా విలేఖరులకు అవిభాజ్య కృష్ణా జిల్లా పరిధిలో జిల్లా పౌర సంబంధాల అధికారి వారు జారీ చేసిన జాబితా ప్రకారం ఉచిత ప్రయాణం చేయడానికి అనుమతించడం జరుగుతోందన్నారు. సరుకు రవాణా పారదర్శకంగా నిర్వహిస్తున్నా మన్నారు.ప్రైవేట్ కొరియర్ సేవలకు దీటుగా అనుబంధ విభాగమైన కార్గో నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రతి సంవత్సరం సంస్థకు ఆదాయ వనరుగా నిలిచిందన్నారు. మన రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం తిరుపతి ,కర్నూలు ,కడప, ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, తదితర ప్రాంతాలకు ఒక్క రోజులో వస్తువులను అందజేయగలుగుతోందన్నారు. నాణ్యమైన సేవలే లక్ష్యంగా పార్సిల్ స్ ను ఆర్టీసీ కార్గో లో సరఫరా చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళు తున్నారన్నారు. బందరు డిపో మేనేజర్ పెద్ది రాజులు విశిష్ట సేవలు అందిస్తున్నారని అన్నారు. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సరుకు రవాణా ద్వారా నెలకు 70 లక్షల ఆదాయం లక్ష్యంగా రాబడి సాధించవలసి ఉందని అన్నారు. సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆర్టీసీ లాభాల బాట పట్టించేందుకు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. కార్మికులను, ఉద్యోగులను ప్రయాణికులను, ఉత్సాహపరచడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగా ప్రతి నెల ఇంధన పొదుపులో అత్యధిక కేఎంపిఎల్ సాధించిన వారిని ఆదర్శ ఉద్యోగులుగా గుర్తించి సన్మాన కార్యక్రమాలు ప్రోత్సాహంగా నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించే అవసరమైన వారికి చికిత్స చేసి మేమున్నామంటూ ఆర్టీసీ భరోసా కల్పిస్తోందన్నారు. ప్రత్యేక సర్వీసులు: వారాంతపు సెలవుల్లో పండుగల్లో వేలంగిని, అరకు, ఊటీ వంటి ప్రదేశాలకు బస్ సౌకర్యం, పౌర్ణమికి అరుణాచలంతో పాటు వివిధ పుణ్యక్షేత్రాలు సందర్శనకు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ప్రత్యేక సర్వీసులు నడిపి ఆర్టీసీ డిపో మేనేజర్లు ప్రయాణికుల మన్ననలు చూరగొంటున్నారని వాణిశ్రీ అన్నారు. అలాగే అంతరిక్ష ప్రయోగాలు జరుగుతున్న శ్రీహరికోట షార్ కేంద్రానికి విద్యార్థుల సౌకర్యార్థం వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటుచేస్తున్నామన్నారు. పెళ్లిళ్లకు ఫంక్షన్లకు అద్దే ప్రాతిపదికన బస్సులు బుక్ చేసుకొనుటకు స్లాబ్స్ ను ప్రజల సౌకర్యార్థం మరింత సరళీకృతం చేస్తున్నామన్నారు. 18 శాతం గా ఉన్న సర్వీస్ టాక్స్ ను ప్రయాణికులు సౌకర్యార్థం 5 శాతానికి గణనీయంగా తగ్గిస్తున్నట్టు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ భక్తుల సౌకర్యార్థం తిరుపతి ,శ్రీశైలం సర్వీసులను అడ్వాన్సు రిజర్వేషన్ చేయించుకునే వారి సౌకర్యార్థం అలాగే తిరుమలలో ప్రత్యేక దర్శనం మరియు శ్రీశైలం లో దర్శన సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ సర్వీసులకు విశేషాలు ఆదరణ లభిస్తోందని అన్నారు. అక్రమ వాహనాలతో ఆర్టీసీ ఆదాయానికి గండి: అక్రమంగా నడపబడుతున్న ప్రైవేట్ బస్సులు, ఆటోలు మరియు ఇతర వాహనాల వలన కృష్ణాజిల్లాలో రోజుకు ఆరు లక్షల సగటు ఆదాయాన్ని ఆర్టీసీ సంస్థ కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ విషయమే పోలీస్ మరియు రవాణా అధికారులతో చర్చించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రైవేట్ వాహనాలు నిరోధించి ఆర్టీసీ ఆదాయానికి గండిపడకుండా తగు ఏర్పాటు చేయాల్సిందిగా సంబంధిత డిపో మేనేజర్లకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు 36 మందికి కారుణ్య నియామకాల ద్వారా ప్రభుత్వ ఉపాధి, ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయన్నారు. ఏపీఎస్ఆర్టీసీ నందు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించడం కోసం వివిధ మార్గాల్లో 43 కొత్త బస్సులను ప్రవేశ పెట్టడానికి నిర్ణయించామన్నారు ఇందులో ఇప్పటికే 31 కొత్త అద్దె బస్సులు ప్రవేశ పెట్టడం జరిగిందని మిగతావి , త్వరలో ప్రవేశపెడతామని అన్నారు గుడివాడ బస్సు డిపో నుంచి కొత్తగా గ్యారేజ్ మరియు బస్ డిపో నిర్మాణం పనులు జరుపుతున్నామని అందులో భాగంగా నూతనంగా నిర్మించిన గ్యారేజీ నిర్మాణ పనులు పూర్తిగా ప్రారంభించబడినవని అన్నారు. గుడివాడ బస్ డిపో నందు అధునాతన బస్టాండ్ నిర్మాణం కొరకు టెండర్లు పిలిచామని అన్నారు. ప్రయాణికులు సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు నూతన మార్గాలను అన్వేషిస్తూ ముందడుగు వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పెద్దిరాజు పాల్గొన్నారు.

## పాఠశాలలో తండ్రిపేరు తప్పనిసరి అని డిమాండ్ చేయకుండా చూడండి: విముక్తి



అమరావతి, ప్రజా పాలన ప్రతినిధి: జూన్ 27లి : పాఠశాలలో చేర్చే సమయంలో తప్పనిసరిగా తండ్రి పేరు మాత్రమే నమోదు చేయాలని “పాఠశాలల యాజమాన్యాలు” చేస్తున్న డిమాండ్ల వల్ల వందలాది మంది బాలల భవిష్యత్తు అందకారంలో పడరాదని, వెంటనే “రాష్ట్ర బాలల హక్కుల రక్షణ మరియు పరిరక్షణ కమీషన్” జోక్యం చేసుకొని బాలల భవిష్యత్తు కాపాడాలని అక్రమ రవాణా బాధిత మహిళలు మరియు వ్యాపార లైంగిక దోపిడి బాధితుల రాష్ట్ర సమాఖ్య “విముక్తి” నాయకులు కోరారు. “విముక్తి” రాష్ట్ర నాయకులు మంగళవారం మంగళగిరిలోని “రాష్ట్ర బాలల హక్కుల రక్షణ మరియు పరిరక్షణ కమీషన్” చైర్మన్ కేసలి అప్పారావును కలసి ఒక వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఎయిడ్స్ నివారణా శాఖ అధికారిక లెక్కలు ప్రకారం రాష్ట్రంలో 1.33 లక్షల మంది మహిళలు వేశ్యా వృత్తిలో మ్రగ్గుతున్నారు. అనధికారికంగా ఈ సంఖ్య రెండు రెట్లు ఉండవచ్చని స్వచ్ఛంద సంస్థలు అంచనా. వీరిలో 75% మందికి పిల్లలు ఉన్నారు. వారిలో 14 సం.లోపు పిల్లల్లో 57.61% మంది పిల్లలు మాత్రమే నేడు పాఠశాలకు వెళ్తున్నారు. మిగిలిన వారు తమ తండ్రి ఎవరో తెలియక, పట్టించుకొనే వారు లేక వీధి బాలలుగా, పింప్స్‌గా, బాల కార్మికులుగా, జులాయిగా తిరుగుతూ ఉన్నారని 2018లో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన మాదిరి సర్వేలో వెళ్ళడైంది. వీరిలో చాలామంది భర్తల దౌర్జన్యం, హింస తట్టుకోలేక ఆ కుటుంబం బయటకు వచ్చినవారే, అలాగే మరోకొంత మంది విడాకులు పొంది ఉన్నవారు, మరి కొంతమంది మోసపోయి పిల్లలను కన్నవారు. ఇలాంటి మహిళలు తమ పిల్లలను పాఠశాలలో చేర్చుకోవడానికి పాఠశాలల యాజమాన్యం తండ్రి పేరు తప్పక ఉండాలి అని, అలాగే కొందరు పుట్టిన రోజు దృవ పత్రంలో ఒక తండ్రి పేరు, ఇప్పుడు ఆధార్ కార్డుల్లో ఒక మరో పేరు ఉంది కనుక మేము అనుమతించము అని అంటున్నారు. 2015లో సుప్రీంకోర్టు బర్త్ సర్టిఫికేట్‌లో తండ్రిపేరు ఉండాలి అని, ఒత్తిడి చేయవద్దని కోరుతూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది. 2016లో మహారాష్ట్ర ప్రభుత్వం, 2018లో మద్రాస్ హైకోర్టు, 2019లో గోవా ప్రభుత్వం, డిల్లీ ప్రభుత్వం, ప్రభుత్వ-ప్రయివేట్ పాఠశాలల్లో చేరే విధ్యార్ధులకు తప్పనిసరిగా తండ్రి పేరు ఉండాలని ఒత్తిడి లేకుండా తల్లి అనుమతి మేరకు ఆమె పేరు నమోదు చేయవచ్చని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం పిల్లలు అందరూ నాణ్యమైన విధ్య అందించేందుకు నాడు%--%నేడు, అమ్మవడి, విధ్యా దీవెన, జగనన్న వసతి దీవెన లాంటి పథకాలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న ఈ తరుణంలో అక్రమ రవాణా బాధిత మహిళలు, సెక్స్ వర్కర్ల పిల్లలను పాఠశాలల యాజమాన్యం, హెడ్ మాస్టర్లు తల్లి అనుమతి మేరకు తల్లి పేరు మాత్రమే నమోదు చేసుకొనేలా రాష్ట్ర విధ్యాశాఖ ద్వారా తగిన ఆదేశాలు పాఠశాలలకు ఇవ్వాలని “విముక్తి” నాయకులు రాష్ట్ర బాలల హక్కుల రక్షణ మరియు పరిరక్షణ కమీషన్‌కు ఇచ్చిన ఆ వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ సమావేశంలో “రాష్ట్ర బాలల హక్కుల రక్షణ మరియు పరిరక్షణ” కమీషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు డా.రాజేంద్ర, డా జి.సీతారామ్, పద్మావతి, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవితో పాటు విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు అపూర్వ, జనరల్ సెక్రటరి పుష్పావతి, మౌనిక మరియు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరుకున్న కమ్యూనిటీ భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే..



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి: తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి బాపూజీ నగర్ మరియు శిబిరం ప్రాంతాల్లో తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు.తొలుత బాపూజీ నగర్ వద్ద నిర్మితమవుతున్న బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు నిర్మాణ పనులకు సంబంధించిన పలు సూచనలు చేశారు.అనంతరం శిబిరం వద్ద చివరి దశకు చేరుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి ఈ రెండు కమ్యూనిటీ హాల్ కి సంబంధించి చివరి దశకు చేరుకున్న పనులను వెంటనే పూర్తి చేయాలని వీలైనంత త్వరగా ఈ ప్రాంత ప్రజలకు వీటిని అందించాలని ఆయన అధికారులకు తెలిపారు.

## రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణం లో చేపట్టిన రామన్నపేట రోడ్డు మరియు చందర్లపా డు రోడ్డు విస్తరణ - నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగ ళవారం అధికారంతో కలిసి పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ పట్టణంలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులు పూర్తవుగానే నందిగామకు సరికొత్త రూపు వస్తుందని నందిగామను నవ నందిగామగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా మన్నారు. ఇప్పటికే పూర్తయిన ఎన్టీఆర్ రోడ్ (సీఎం రోడ్) నందిగామ పట్టణానికి తలమానికంగా నిలిచిందని.పట్టణ ప్రజలు ప్రధానమైన రోడ్లను అదేవిధంగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నారని.. ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగానే రోడ్ల విస్తరణ పనులు చేపట్టా మ నిపనులకు సహకరిస్తున్న క్రషర్స్ యాజమాన్యం, ఇన్వెంటా కెమికల్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలుపుతున్నామన్నారు. రోడ్ల విస్తరణ %d% నిర్మా ణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధి కారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్ని అవాంతరాలు ఎదురైనా నందిగామ పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరించి అభివృద్ధి చేస్తామన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయ రాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పలువురు వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి:భవి ష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళ వా రం టిడిపి జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ రాం సుబ్బారావుపట్టణంలో 12 వ వార్డు ధనంబోర్డు కాలనీలో వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైద స్థానిక తె లుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వార్డు లోని ఇం టింటికి వెళ్లిప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రాగానే పూర్ టు రీచ్ కార్యక్రమంతో పేదలందరినీ ధనికులుగా చేస్తామని, అందుకు భరో సా కల్పిం చే విధంగా మేనిఫెస్టో పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఇంటింటికి వెళ్లి ప్రజలు కష్టాలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలు సుకుని వారికి తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తు గ్యా రెంటీ అని తాతయ్య, తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంక టేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రా ధాకృష్ణ, , షేక్ చాంద్ భాష, షేక్ రహీం, షేక్ బాబు, షేక్ నజీర్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పార్ట్స్ ప్లాన్ చేస్తున్న రాజమౌళి ?



రాజమౌళి – మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ మహేష్ ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈ సినిమా గురించి రోజుకొక పుకారు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి మరో కొత్త రూమర్ వైరల్ అవుతుంది. ఈ సినిమా రెండు పార్ట్ లు గా రాబోతుందని.. మొదటి పార్ట్ లో మహేష్ హీరోగా, రెండో పార్ట్ లో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తాడని రూమర్లు వినిపిస్తున్నాయి. కాగా సూపర్ స్టార్ పుట్టినరోజు అయిన ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని ప్రారంభించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం మహేశ్.. త్రివిక్రమ్ సినిమాతో బిజీగా ఉన్నారు. నవంబర్ లోపు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' సినిమాని ఫినిష్ చేసేలా ప్లాన్ చేస్తాడట. అనంతరం మహేష్ రాజమౌళి సినిమా పై వెళ్లనున్నాడు. ఇక రాజమౌళి, మహేష్ సినిమా కోసం ప్రస్తుతం స్క్రిప్ట్ పై కసరత్తులు చేస్తున్నాడు. రచయిత విజయేంద్రప్రసాద్, మహేశ్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్టు రాశారని.. ముఖ్యంగా ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఈ కథా నేపథ్యం సాగుతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# 'ఇండియన్ 2' లో రోలెక్స్ వంటి సర్ప్రైజ్



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'ఇండియన్ 2'. దాదాపు అయిదు సంవత్సరాలుగా ఈ సినిమా గురించి ప్రచారం జరుగుతోంది. ఎప్పుడో షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉన్నా కూడా ఇప్పటి వరకు షూటింగ్ పూర్తి కాలేదు. శంకర్ దర్శకత్వంలో సినిమా అంటే అద్భుతం అనడంలో సందేహం లేదు. ప్రతి సినిమా లో కూడా శంకర్ చాలా కొత్త విషయాలను.. ఆసక్తికర విషయాలు చూపిస్తూనే ఉంటాడు. అలాంటిది తన సూపర్ హిట్ మూవీ కి సీక్వెల్ అంటే ఏ రేంజ్ లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఇండియన్ 2 సినిమా ఎంతగా వాయిదాలు పడుతూ ఉన్నా కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి తగ్గడం లేదు. ఇక ఈ సినిమా స్థాయిని పెంచేందుకు గాను దర్శకుడు శంకర్ సినిమాలో ప్రత్యేక అతిథిని చూపించబోతున్నాడట. పాత్ర ఉండేది రెండు నిమిషాల లోపే అయినా కూడా ప్రేక్షకులు థ్రిల్ ఫీల్ అవుతారట. ఆ మధ్య విక్రమ్ సినిమాలో సూర్య ఎలా అయితే రోలెక్స్ పాత్రలో కనిపించి అల్లాడించాడో అలాగే ఇండియన్ 2 లో గెస్ట్ రోల్ లో కనిపించబోతున్న హీరో సర్ ప్రైజ్ చేయబోతున్నట్లుగా తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండియన్ 2 సినిమా లో కనిపించబోతున్న గెస్ట్ ఎవరు అనే విషయంలో స్పష్టత లేదు. కానీ కచ్చితంగా ఆ గెస్ట్ యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ యొక్క అభిమానులతో పాటు ప్రతి ఒక్క సినీ ప్రేమికుడిని సర్ ప్రైజ్ చేయడం ఖాయం అన్నట్లుగా నెటిజన్స్ మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో షూటింగ్ పూర్తి చేసి ఈ సినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సామజవరగమన" ప్రీ షోస్ కి అదిరే రెస్పాన్స్.!



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో చిన్న పాత్రలు మొదలుకొని హీరోగా డిఫరెంట్ చిత్రాలతో అలరించే ప్రయత్నం చేస్తున్న టాలెంటెడ్ నటుడు శ్రీవిష్ణు కూడా ఒకడు. మరి ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమానే "సామజవరగమన". దర్శకుడు రాజేష్ దండ తెరకెక్కించిన ఈ క్లీన్ ఫ్యామిలి ఎంటర్టైనర్ అయితే ఈ వారం రిలీజ్ కి ఉండగా..మేకర్స్ తమ సినిమా పై నమ్మకంతో అయితే నిన్న జూన్ 26న పలు చోట్ల స్పెషల్ ప్రీమియర్ షోస్ ప్లాన్ చేయగా వాటికి అదిరే రెస్పాన్స్ వచ్చినట్టుగా మేకర్స్ చెప్తున్నారు. అన్ని షోస్ కూడా హౌస్ ఫుల్స్ పడ్డాయని ఈ అదిరే రెస్పాన్స్ తో అయితే ఈ ఫ్రైడే రిలీజ్ పై మంచి నమ్మకంగా ఉన్నారు. ఇక ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందించగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో ఈ చిత్రం ఈ జూన్ 29న రిలీజ్ కాబోతోంది.

# పవన్ పర్ఫెక్ట్ స్పీడ్.. నెవ్వర్ బిఫోర్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ ఓజీ. పాన్ ఇండియా రేంజ్ లో రెడీ అవుతోన్న ఈ చిత్రాన్ని డివివి దానయ్య నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ లో భారీ బడ్జెట్ తో ఈ మూవీ సిద్ధం అవుతోంది. దర్శకుడు సుజిత్ తన ఫేవరేట్ హీరో మూవీని ప్రతిష్టాత్మకంగా తీసుకొని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్ స్టార్ గా కనిపించబోతున్న సంగతి తెలిసిందే. పవర్ స్టార్ కి ప్రతినాయకుడిగా బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హాస్మీని రంగంలోకి దించారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్ లో జరుగుతోన్న షూటింగ్ లో కూడా జాయిన్ అయ్యారు. తాజాగా జరిగిన షెడ్యూల్ తో ఓజీ సినిమా 50 శాతం కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. డిసెంబర్ నాటికి ఈ సినిమా కి ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే పనిలో సుజిత్ ఉన్నారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకి ముందు బ్యాక్ టూ బ్యాక్ కాల్ షీట్స్ ఇచ్చి తనకి సంబంధించిన సన్నివేశాలు కొంత వరకు కంప్లీట్ చేశారు. ఇక యాత్ర స్టార్ట్ అయిన కూడా సుజిత్ షూటింగ్ కొనసాగించి మిగిలిన కాంబినేషన్స్ పై సన్నివేశాలు చిత్రీకరించారు. అర్జున్ దాస్ శ్రియా రెడ్డి ఇమ్రాన్ హాస్మీ లాంటి స్టార్ క్యాస్టింగ్ ఈ షూటింగ్ లో పాల్గొన్నారు. మరల జులై సెకండ్ వీక్ లో వారాహి యాత్ర ముగిసిన వెంటనే సుజిత్ నెక్స్ట్ షెడ్యూల్ ఖరారు చేశారు. పవన్ కళ్యాణ్ తో పాటు ఇమ్రాన్ హాస్మీ ఈ షూటింగ్ షెడ్యూల్ లో పాల్గొననున్నారు. ఇదిలా ఉంటే ఓజీ సినిమాని జులై ఆగష్టు నాటికి పవన్ కళ్యాణ్ పూర్తి చేసేలా ఉన్నారు. అదే జరిగితే అతి తక్కువ సమయంలో కంప్లీట్ అయిన పవన్ కళ్యాణ్ మూవీగా ఓజీ నిలుస్తుంది. అయితే సముద్రఖని బ్రో సినిమాని పవన్ కళ్యాణ్ 30 రోజుల్లోనేని తనకి సంబంధించిన సీక్వెన్స్ అన్ని కంప్లీట్ చేశారు. అయితే ఇది మల్టీ స్టారర్ చిత్రంగా తెరకెక్కుతోంది. దాంతో పాటు కథలో మెయిన్ లీడ్ తేజ్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ టైమ్ కి రెప్లికేట్ గా ఉండే పాత్రలో కనిపిస్తున్నారు. ఆయన పాత్ర నిడివి తక్కువగానే ఉంటుంది. అందుకే ఓజీ తక్కువ సమయంలో పూర్తి చేసిన మూవీగా నిలిచే ఛాన్స్ ఉంది.

# మరింత కేర్ తో "హను మాన్" గ్రాఫిక్స్ వర్క్.!



రానున్న రోజుల్లో టాలీవుడ్ నుంచి రాబోతున్న మరో బిగ్గెస్ట్ ఎక్స్ పీరియన్స్ ఏదన్నా ఉంది అంటే అది యంగ్ అండ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "హను మాన్" కూడా ఒకటి. మరి యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం టీజర్ తర్వాత నెక్స్ట్ లెవెల్ అంచనాలు సెట్ చేసుకోవడమే కాకుండా పాన్ ఇండియా సినిమా నుంచి పాన్ వరల్డ్ సినిమా దగ్గర డిమాండ్ నెలకొల్పడంతో పాన్ వరల్డ్ రిలీజ్ కి ఈ చిత్రం సిద్ధం అయ్యింది. ఇక దీనితో ఈ సినిమా అంచనాలు పెరగడంతో మేకర్స్ పై మరింత భాద్యత పడగా ఈ చిత్రంలో గ్రాఫిక్స్ వర్క్ నిమిత్తం సినిమా వాయిదా వేస్తున్నట్టుగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇక ఈ భారీ చిత్రం విషయంలో అయితే ప్రశాంత్ ఏ చిన్న డీటెయిల్ ని కూడా వదలకుండా మరింత కేర్ తీసుకుంటున్నారు. మొన్ననే బాల హనుమాన్ గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉండగా లేటెస్ట్ గా అయితే ఈ సినిమా ప్రతీ చిన్న డీటెయిల్ పై కూడా గ్రాఫిక్స్ పరంగా వర్క్ చేస్తున్నామని సిజి వర్క్ జరుగుతున్న మానిటర్ పిక్ షేర్ చేసి తెలిపాడు. దీనితో హను మాన్ విజువల్స్ విషయంలో ఆడియెన్స్ మరింత ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు.

# 'ది కేరళ స్టోరీ' మేకర్స్ ఆసక్తికర ప్రకటన




ఈ ఏడాది విడుదల అయిన సినిమాల్లో మేటి సినిమాగా నిలిచిన చిత్రం 'ది కేరళ స్టోరీ'. దాదాపు మూడు వందల కోట్ల వసూళ్లు నమోదు చేసిన కేరళ స్టోరీ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం.. విజయాన్ని సొంతం చేసుకోవడం ఇదే మొదటి సారి అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. అంతటి భారీ విజయం సాధించిన ది కేరళ స్టోరీ మేకర్స్ తదుపరి సినిమా ఏంటి అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో దర్శకుడు సుదీప్తో సేన్ మరియు నిర్మాత లు 'బస్తర్' అనే సినిమాను ప్రకటించారు. టైటిల్ ను బట్టి మరియు వారు విడుదల చేసిన పోస్టర్ ను బట్టి చూస్తూ ఉంటే మావోయిస్ట్ ఉద్యమం నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ది కేరళ స్టోరీ సినిమా విడుదల అయ్యి 50 రోజులు పూర్తి అయ్యింది. ఆ సందర్భంగా మేకర్స్ 'బస్తర్' సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఛతీస్ఘడ్ లోని బస్తర్ జిల్లా మావోయిస్టులకు అడ్డాగా సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. స్థానిక పోలీసులతో పాటు ఇండియన్ ఆర్మీ అక్కడ ఎన్నో సార్లు మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహించడం జరిగింది. ది కేరళ స్టోరీ సినిమా తరహాలోనే అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లుగా దర్శకుడు సుదీప్తో సేన్ ప్రకటించాడు. బస్తర్ సినిమా లో కూడా వాస్తవాలను చూపించబోతున్న నేపథ్యంలో వివాదాలు.. విమర్శలు వచ్చే అవకాశం ఉంది. తద్వారా సినిమాకు భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాను 2024 ఏప్రిల్ 5 న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ అతి త్వరలో ప్రారంభం కాబోతుంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.